/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | గురువారం • 30-3-2023 • సంపుటి:7 • సంచిక:84 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, గురువారం, తిథి: నవమి, రా. 11.30 వరకు, నక్షత్రం: పునర్వసు, రా.10.59 వరకు, వర్జ్యం: ఉ.7.58-9.46 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,56-మ.12.44, రాహుకాలం: మ.1.52-3.23 వరకు




## గోల్డ్‌మన శాక్స్ అంచనా..!

న్యూఢిల్లీ, మార్చి 29: కృత్రిమ మేధలో ఇటీవల కనిపిస్తోన్న పురోగతి ఎన్నో రంగాలపై ప్రభావం చూపనుందనే ఆందోళన ఎక్కువవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఇవి చాలా రంగాల్లో ఉద్యోగుల స్థానాన్ని భర్తీ చేయగలవనే భయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ..మిగతా 2లో



## దేశంలో కరోనా విజృంభణ..

### 5 నెలల గరిష్టానికి రోజువారీ కేసులు

న్యూఢిల్లీ, మార్చి 29: దేశంలో కరోనా కేసుల సంఖ్య నెమ్మదిగా పెరుగుతోంది. గత కొన్ని రోజుల నుంచి వేల సంఖ్యలో కేసులు నమోదు ..మిగతా 2లో

# సీనియర్ల రీ ఎంట్రీ..!?



త్వరలో ఏపీ కేబినెట్‌లో కీలక మార్పులు

తెరపైకి వస్తున్న పలువురు మాజీల పేర్లు

వచ్చే ఎన్నికల కోసం సీఎం జగన్ కసరత్తు

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏపీ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల తరువాత మంత్రివర్గ ప్రక్షాళన ఉంటుందని కొద్ది రోజులుగా ప్రచారం సాగుతోంది. తాజాగా ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఆ సమయంలోనూ కేబినెట్ ప్రక్షాళన గురించి చర్చకు వచ్చినట్లు సమాచారం. ఈ రోజు ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ వెళ్తున్నారు. ఈ సారి ప్రక్షాళనలో అనూహ్యంగా మాజీ మంత్రులు కొందరు రీ ఎంట్రీ ఇస్తారని తెలుస్తోంది. పలువురు పేర్లు తెరపైకి వచ్చాయి. ఏపీలో మరోసారి మంత్రివర్గ ప్రక్షాళన జరగనుందని తెలుస్తోంది. తాజాగా చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలతో అటు పార్టీలో.. ఇటు ప్రభుత్వంలో మార్పుల దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ప్రస్తుతం మంత్రులుగా ఉన్న వారిలో అయిదుగురు నుంచి ఆరుగురు వరకు తప్పించి వారి స్థానంలో కొత్త వారిని తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. గత నెలలోనే ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా మంత్రివర్గ విస్తరణ పైన చర్చ జరిగింది. తాజాగా జరిగిన కేబినెట్ సమావేశంలోనూ సీఎం జగన్ పని చేయని మంత్రుల స్థానంలో కొత్త వారు వస్తారంటూ హెచ్చరించారు. టీడీపీ



## సీతారాముల దీవెనలతో సకల శుభాలు కలగాలి

సీఎం జగన్ శ్రీరామనవమి శుభాకాంక్షలు 2



## ప్రతి భక్తుడూ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు

2

## పెరగనున్న మందుల ధరలు



### పెయిన్ కిల్లర్స్ నుంచి యాంటిబయాటిక్స్ వరకూ..

న్యూఢిల్లీ, మార్చి 29: వివిధ రుగ్మతలతో బాధపడుతూ ఉపశమనం కోసం మందులు వాడుతున్నవారికి ధరల దెబ్బ తగలనుంది. పెయిన్ కిల్లర్స్ నుంచి యాంటిబయాటిక్స్ వరకూ పలు రకాల మందుల ధరలు ఏప్రిల్ 1 నుంచి పెరుగుతున్నాయి. హోల్‌సేల్ ప్రైస్ ఇండెక్స్ (డబ్లూపీఐ)లో మార్పునకు అనుగుణంగా ఏప్రిల్ 1 నుంచి పలు రకాల మందుల ధరలను 12 శాతం మేర పెంచుకోడానికి ప్రభుత్వం ఫార్మాస్యూటికల్ ..మిగతా 2లో

## గూగుల్‌కు బిగ్ షాక్..




### 30 రోజుల్లో రూ.1,337కోట్ల ఫైన్ చెల్లించాల్సిందే

### ఎన్‌సీఎల్ఏటీ ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 29: ప్రముఖ సెర్చింజిన్ దిగ్గజం గూగుల్‌కు మరోసారి గట్టి షాక్ తగిలింది. ఆండ్రాయిడ్ మొబైల్ డివైజ్ ఎకో సిస్టమ్‌లో తన ఆధిపత్య స్థానాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను గూగుల్‌కు గతంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే. ఆ విషయంలో గూగుల్ జాతీయ కంపెనీ లా అప్పిలేట్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించగా ఎదురుదెబ్బ తగిలింది. 30 రోజుల్లోపు సీసీఐ ..మిగతా 2లో

## పంట నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేయాలి



రబీ ధాన్యం సేకరణకు చర్యలు

ఆర్బీకేల ద్వారా నాణ్యమైన ఎరువులు


సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

వ్యవసాయంపై సమీక్ష..

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): వ్యవసాయ శాఖకు సంబంధించి వివిధ అంశాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఏప్రిల్ 15 నుంచి రబీ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణ చేయడానికి అన్నిరకాలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అకాల వర్షాలు వల్ల పంట నష్టంపై ఎన్యూమరేషన్ స్థితి గతులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఎన్యూమరేషన్ జరుగుతోందని, ఏప్రిల్ మొదటి వారంలో నివేదిక ..మిగతా 2లో

## మే 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు

### షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ





న్యూఢిల్లీ, మార్చి 29: దక్షిణాది రాష్ట్రం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ ఖరారైంది. బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ రాష్ట్రానికి శాసనసభ ఎన్నికల తేదీలను ప్రకటించింది. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నారు. మే 10వ తేదీన పోలింగ్ జరగనుంది. మే 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ ఎన్నికలకు ఏప్రిల్ 13న గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 20 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. నేటి నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.

**వృద్ధులకు ఇంటి నుంచే ఓటు..**

రాష్ట్రంలో మొత్తం 5.21 కోట్ల మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2.62 కోట్లు, మహిళలు 2.59 కోట్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు మొత్తం 58,282 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఎన్నికల్లో ఈసీ తొలిసారిగా 'ఓటు ఫ్రమ్ హోం' సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. 80 ఏళ్ల పైబడిన వృద్ధులు, అంగవైకల్యంతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని ఇంటి నుంచే ఓటు వేయొచ్చిన కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈసీ) రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలో మొత్తం 12.15 లక్షల మంది వృద్ధులు.. 5.6 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. రాష్ట్రంలో 16,976 మంది 100ఏళ్లు పైబడిన ఓటర్లున్నట్లు తెలిపారు. శతాధిక వయసు గల ఓటర్లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం కర్ణాటకనే కావడం విశేషం. కర్ణాటకలో ..మిగతా 2లో

## బీజేపీ ఎంపీ గిరీశ్ బాపట్ కన్నుమూత..



పుణె, మార్చి 29: బీజేపీ సీనియర్ నేత, పుణె ఎంపీ గిరీశ్‌బాపట్ (73) కన్నుమూశారు. దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బుధవారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ సాయంత్రం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు పార్టీ నేతలు వెల్లడించారు. బాపట్ కస్బాపేట్ నియోజకవర్గం నుంచి ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేశారు. అలాగే, 2019లో ఆయన లోక్సభకు ఎన్నికయ్యారు. మహారాష్ట్ర పౌరసరఫరాలశాఖ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రిగానూ సేవలందించారు. 'ఈ రోజు చాలా ..మిగతా 2లో

## 2024 ఎన్నికల్లో టీడీపీకి వచ్చేవి నాలుగు సీట్లే

### మాజీ మంత్రి కొడాలి నాని



2

## ప్రత్యేక హోదా స్థానంలోనే ప్రత్యేక ప్యాకేజి

### ఎంపీ విజయసాయి రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబు



న్యూఢిల్లీ, మార్చి 29: ఏపీకి కేంద్రం ఇచ్చిన ప్రత్యేక హోదా హామీ ఇంకా నెరవేరలేదు. తాజాగా రాజ్యసభలో ఎంపీ విజయ సాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు ఇచ్చారు. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలు, జనరల్ కేటగిరీ రాష్ట్రాల మధ్య పద్నాల్గవ ఆర్థిక సంఘం ఎలాంటి వ్యత్యాసాన్ని చూపలేదు. అందుకే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజిని ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న కేంద్ ప్రభుత్వ హామీ పరిస్థితి ఏమిటి అంటూ రాజ్యసభలో బుధవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ రాష్ట్రాలతో కేంద్రం పంచుకునే పన్నుల రాబడి సమాంతరంగా జరగాలన్న ఆర్థిక సంఘం సిఫార్సు మేరకే గతంలో పన్నుల పంపిణీలో 32 శాతం ఉన్న రాష్ట్రాల వాటాను 2015-2020 కాలానికి 42 శాతానికి పెంచినట్లు చెప్పారు.

పదిహేనవ ఆర్థిక సంఘం సైతం 2020-2026 కాలానికి ఈ పంపిణీ నిష్పత్తిలో పెద్దగా మార్పులు చేయలేదు. కొత్తగా జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రంగా ..మిగతా 2లో



## రావాల్సిన డబ్బులనే అడుగుతున్నాం

ప్రభుత్వం మోసం చేస్తున్నందునే ఉద్యమ కార్యాచరణ

ఉద్యోగుల అమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు 2




## జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలు విడుదల

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): జిల్లా కోర్టుల్లో 3,546 ఉద్యోగాల భర్తీకి హైకోర్టు నిర్వహించిన రాత పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. జిల్లాల్లోని న్యాయస్థానాల్లో కార్యాలయ సిబ్బంది నియామకాల్లో భాగంగా డిసెంబర్ 22 నుంచి జనవరి 2 ..మిగతా 2లో

**మంచిమాట**

ఓర్పు అనేది ఎంత చేదుగా ఉంటుందో, దానివల్ల లభించే ప్రతిఫలం అంత తీయగా ఉంటుంది.

**శుభోదయం**

## చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

కార్యకర్తల కష్టమే 41 ఏళ్ళ ప్రస్థానం

సంక్షేమానికి నాంది పలికింది మన పార్టీనే

సంస్కరణకు మారు పేరు ఎన్టీఆర్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

ఎన్టీఆర్‌కు మరణం లేదు..

నిత్యం వెలిగే మహోన్నత దీపం

ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ

హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు నాయుడు అన్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన టీడీపీ 41వ ఆవిర్భావ సభకు పార్టీ ..మిగతా 2లో



## దేశంలో కరోనా విజృంభణ..

(మొదటిపేజీ తరువాయి)

అవుతున్నాయి. కొన్నాళ్ల వరకు కేసుల సంఖ్య కేవలం వందల్లోనే ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారుతోంది. తాజాగా 5 నెలల గరిష్టానికి రోజూవారీ కేసుల సంఖ్య పెరిగింది. గడిచిన 24 గంటల్లో 2,151 కొత్త కరోనా కేసులు నమోదు అయ్యాయి. అయితే క్రియాశీల కేసులు 11,903కి పెరిగాయి. ఏడు మరణాలతో మరణాల సంఖ్య 5,30,848కి పెరిగిందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మహారాష్ట్రలో మూడు మరణాలు, కర్ణాటకలో ఒకటి, కేరళలో మూడు మరణాలు సంభవించాయి. రోజువారీ పాజిటివిటీ రేటు 1.51 శాతం, వీక్లీ పాజిటివిటీ రేటు 1.53 శాతంగా నమోదైంది. కరోనా మహమ్మారి వ్యాప్తి ప్రారంభం నాటి నుంచి ఇప్పటివరకు దేశంలో మొత్తం కొవిడ్ కేసుల సంఖ్య 4.47 కోట్లకు చేరింది. యాక్టివ్ కేసులు మొత్తం ఇన్ఫెక్షన్ల సంఖ్యలో 0.03 శాతం ఉన్నాయి. జాతీయ రికవరీ రేటు 98.78 శాతంగా నమోదైందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా తెలిపింది. కొవిడ్ నుంచి కోలుకున్న వారి సంఖ్య 1,200కి పైగా తాజా రికవరీలతో 4,41,66,925కి పెరిగింది. కోవిడ్ కేసు మరణాల రేటు 1.19 శాతంగా నమోదైంది. ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం, గత 24 గంటల్లో 11,336 కోవిడ్ వ్యాక్సిన్ డోసులు ఇవ్వబడ్డాయి. దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ కింద ఇప్పటివరకు 220.65 కోట్ల వ్యాక్సిన్ డోసులు, 95.20 కోట్ల సెకండ్ డోసులు, 22.86 కోట్ల బూస్టర్ డోసులను అందించింది.

## 30 కోట్ల ఉద్యోగాలపై 'ఏఐ' ప్రభావం..

(మొదటిపేజీ తరువాయి)

అంతర్జాతీయ పెట్టుబడి సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ కూడా తాజా నివేదికలో ఇటువంటి అభిప్రాయాలనే వ్యక్తం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సాంకేతికతలో వస్తోన్న నూతన ఒరవడులు 30కోట్ల ఉద్యోగాలపై ప్రభావం చూపొచ్చని అంచనా వేసింది. 'ఆర్థికప్రగతిపై కృత్రిమ మేధ ప్రభావాల ముప్పు' పేరుతో చేసిన పరిశోధనలో గోల్డ్మన్ శాక్స్ ఈ అంశాలు వెల్లడించింది.

**పెరగనున్న ఉత్పాదకత..**

'కృత్రిమ మేధ అంచనాలకు అనుగుణంగా తన ఉత్పాదక సామర్థ్యాలను నెరవేరిస్తే కనుక శ్రామిక రంగంలో మాత్రం ఒడిదొడుకులు ఉంటాయి. అమెరికా, యూరప్లలో వృత్తిపరమైన పనుల సమాచారాన్ని విశ్లేషించి చూస్తే అక్కడ ప్రస్తుతమున్న ఉద్యోగాల్లో మూడోవంతు ఆటోమేషన్కు ప్రభావితమవుతాయి. అంతేకాకుండా ప్రస్తుతం ఎన్నోరకాల పనులకు కృత్రిమ మేధ ప్రత్యామ్నాయంగా మారుతుంది' అని గోల్డ్మన్ శాక్స్ పేర్కొంది. అయితే, సాంకేతికత పురోగతి అంటేనే కొత్తగా ఉపాధి అవకాశాలు పెరగడంతోపాటు ఉత్పాదకతకు మరింత ఊతమని తెలిపింది. తద్వారా ప్రపంచ జీడీపీని 7 శాతానికి పెంచేందుకు ఇది దోహదం చేస్తుందని అంచనా వేసింది.

చాట్జీపీటీ వంటి అధునాతన కృత్రిమ మేధ వ్యవస్థలు మానవుల మాదిరిగానే కంటెంట్‌ను సృష్టించగలవని.. వచ్చే దశాబ్దిలో ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని పేర్కొంది. ప్రస్తుతం 60శాతం మంది చేస్తున్న పనులు 1940ల్లో అసలు ఉనికిలోనే లేవని తాజా నివేదిక వెల్లడించింది. 1980 తర్వాత సాంకేతికతలో వచ్చిన మార్పుల వల్ల కలిగిన ఉద్యోగాల సృష్టితో పోలిస్తే వాటి స్థానభ్రంశమే వేగంగా జరిగిన విషయాన్ని ప్రస్తావించింది. జనరేటివ్ ఏఐ పురోగతి మునుపటి ఐటీ మాదిరిగా ఉంటే మాత్రం.. రానున్న రోజుల్లో ఉపాధి అవకాశాలను తగ్గించనుందని తాజా నివేదికలో గోల్డ్మన్ శాక్స్ వెల్లడించింది.

**ఏయే రంగాల్లో ప్రభావం..**

కృత్రిమ మేధతో ఉద్యోగాల ప్రభావం అనేది ఆయా రంగాల్లో వేర్వేరుగా ఉందని తాజా నివేదిక వెల్లడించింది. అత్యధికంగా కార్యనిర్వహణ, న్యాయ రంగాల్లో ఈ ప్రభావం ఉందని తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ రంగంలో 46శాతం, లీగల్ ఉద్యోగాల్లో 44శాతం ముప్పు పొంచివుందని పేర్కొంది. నిర్వహణ, ఇన్స్టాలేషన్, రిపేర్, నిర్మాణ రంగ ఉద్యోగాలకు మాత్రం ఏఐతో తక్కువ ప్రభావం ఉండనుందని చెప్పింది.

## పెరగనున్న మందుల ధరలు

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీలకు అనుమతినిచ్చింది. ధరలు పెరుగుతున్న మందులలో చాలా వరకు యాంటీ ఇన్ఫెక్టివ్‌లు, పెయిన్కిల్లర్లు, కార్డియాక్ వంటి ప్రాణాలను రక్షించే మందులు ఉన్నాయి. నేషనల్ లిస్ట్ ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్‌లో చేర్చిన దాదాపు 800 ఔషధాల రిటైల్ ధరపై ఈ ధరల పెంపు ప్రభావం ఉంటుందని ఎకనామిక్ టైమ్స్ నివేదించింది. ఈ జాబితాలో కోవిడ్ చికిత్సకు ఉపయోగించే మందుల దగ్గర నుంచి ఓఆర్ఎస్, డిస్ఇన్ఫెక్టెంట్ మందుల వరకు దాదాపు అన్ని అవసరమైన మందులు ఉన్నాయి.

## గూగుల్‌కు బిగ్ షాక్..

(మొదటిపేజీ తరువాయి)

విధించిన జరిమానా రూ.1337.76 కోట్లను డిపాజిట్ చేయాల్సిందేనని ఎన్సీఎల్ఏటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇద్దరు సభ్యులతో కూడిన ఎన్సీఎల్ఏటీ బెంచ్ బుధవారం గూగుల్‌కు ఆదేశాలు జారీ చేసింది. గతేడాది అక్టోబర్ 20న కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా గూగుల్‌కు రూ.1337.76 కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అలాగే, అనైతిక వ్యాపార పద్ధతులను మానుకోవాలని, తన ప్రవర్తనను మార్చుకోవాలని కూడా హితవు పలికింది. అయితే, సీసీఐ ఆదేశాలను సవాల్ చేస్తూ గూగుల్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారించిన ఎన్సీఎల్ఏటీ గూగుల్ పిటిషన్ను తిరస్కరించింది. సీసీఐ విచారణలో సహజ న్యాయ ఉల్లంఘనలేమీ జరగలేదని తేల్చి చెప్పింది.

## బీజేపీ ఎంపీ గిరీశ్ బాపట్ కన్నుమూత..

(మొదటిపేజీ తరువాయి)

విషాదకరమైన దినం. బీజేపీ సీనియర్ నేత, పుణె లోక్సభ సభ్యుడు గిరిశ్ బాపట్ మనల్ని వదిలి వెళ్లిపోయారు. ఆస్పత్రిలోనే కన్నుమూశారు. గత ఏడాదిన్నర కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ మృతిచెందారు' అని బీజేపీ పుణె నగర అధ్యక్షుడు జగదీశ్ ములిక్ ట్విటర్లో వెల్లడించారు. మరోవైపు, గిరీశ్ బాపట్ మరణం పట్ల మహారాష్ట్ర బీజేపీ సంతాపం తెలిపింది. ఈ విషాదకర సమయంలో పార్టీ మొత్తం ఆయన కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని పేర్కొంది.

**ప్రధాని మోదీ విచారం**

గిరీశ్ బాపట్ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు. ఆయన నిరాడంబరుడని.. కష్టపడి పనిచేసే స్వభావం కలిగగిన నేత అని కొనియాడారు. సమాజానికి ఎంతో శ్రద్ధతో పనిచేశారన్నారు. మహారాష్ట్ర అభ్యున్నతి కోసం విస్తృతంగా పనిచేశారని.. మరీ ముఖ్యంగా పుణె అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో కృషిచేసిన అలాంటి నేత మరణం బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, మద్దతుదారులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మహారాష్ట్రలో భాజపా నిర్మాణం, బలోపేతంలో కీలక పాత్ర పోషించారన్నారు.

# పంట నష్టపోయిన రైతుల జాబితా సిద్ధం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఖరారు చేస్తామని, ఏప్రిల్ రెండో వారానికి నష్టపోయిన రైతుల జాబితాలను విడుదలచేస్తామని సీఎంకు అధికారులు తెలిపారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సీఎం జగన్ పేర్కొన్నారు.

**రబీ సన్నాహకాలపైన సీఎం సమీక్ష.**

ఇప్పటికే 100 శాతం ఇ-క్రాపింగ్ పూర్తైందని అధికారులు వెల్లడించారు. నాణ్యతలేని ఎరువులు, పురుగుమందులు, కల్తీ ఎరువులు, కల్తీ పురుగు మందులు లేకుండా చూడాలని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఆర్బీకేల ద్వారా రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు అందించేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఇక్కడ జరిగే పొరపాట్లు వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున ఈ కార్యక్రమంపై మరింత శ్రద్ధపెట్టాలని సీఎం సూచించారు.

సీఎం ఆదేశాల మేరకు ఆర్బీకేల ద్వారానే నాణ్యమైన ఎరువులను పంపిణీ చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఆర్బీకేల ద్వారా 2023-24లో 10.5లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పిన అధికారులు. ఎరువులతో పాటు ఏపీ ఆగ్రోస్ ద్వారా రైతులకు అవసరమైన స్థాయిలో పురుగుమందుల పంపిణీకి కూడా చర్యలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. నకిలీ, నాణ్యతలేని పురుగుమందులు లేకుండా చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు.

**పొలంబడి శిక్షణ**

'పొలంబడి శిక్షణ కార్యక్రమాల వల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్న అధికారులు. ఆర్బీకేల ద్వారా ఆయా రైతులకు ఉత్తమ వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ ఇస్తున్నామన్న అధికారులు. ఈ శిక్షణ కార్యక్రమాల వల్ల వరి, వేరుశెనగలో 15శాతం, పత్తిలో 12 శాతం, మొక్కజొన్నలో 5శాతం పెట్టుబడి ఖర్చులు తగ్గాయన్న అధికారులు. జపత్తిలో 16శాతం, మొక్కజొన్నలో 15 శాతం, వేరుశెనగ 12 శాతం, వరిలో 9శాతం దిగుబడులు పెరిగాయన్న అధికారులు. పూర్తి సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల దిశగా అడుగులు వేయడానికి ఇది తొలిమెట్టు అన్న అధికారులు. 26 ఎఫ్పీవో(ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్)లకు జీఏపి (గుడ్అగ్రికల్చర్ ప్రాక్టీస్) సర్టిఫికెట్ఇప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్న అధికారులు

**వ్యవసాయ పరికరాల పంపిణీ**

- రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ షెడ్యూల్కు సీఎం గ్రీన్సిగ్నల్
- యాంత్రీకరణ పెరిగేందుకు దోహదపడుతుందన్న సీఎం
- ఏప్రిల్లో ఆర్బీకేల్లోని 4225 సీహెచ్సీలకు యంత్రాల పంపిణీ
- జులైలో 500 డ్రోన్లు, డిసెంబర్ కల్లా మరో 1500 డ్రోన్లు పంపిణీ
- జులై లో టార్పాలిన్లు, జులై నుంచి డిసెంబర్ మధ్య మూడు విడతలుగా స్ప్రేయర్లు పంపిణీ

మిల్లెట్స్ సాగుపై చర్యలు

- రాష్ట్రంలో మిల్లెట్స్ సాగును ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం ఆదేశాలమేరకు అనేక చర్యలు తీసుకున్నామన్న అధికారులు
- 19 జిల్లాల్లో 100 హెక్టార్ల చొప్పున మిల్లెట్ క్లస్టర్లు పెట్టామన్న అధికారులు
- 3 ఆర్గానిక్ క్లస్టర్లను కూడా ఏర్పాటు చేసినట్టు వెల్లడి
- ఎగుమతికి ఆస్కారం ఉన్న వరి సాగును ప్రోత్సహిస్తున్నామన్న అధికారులు.
- 2022 ఖరీఫ్లో 2.74 లక్షల హెక్టార్లలో ఎగుమతిచేయదగ్గ వరి రకాలను సాగుచేస్తున్నామన్న అధికారులు
- దాదాపు 6.29 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయ్యిందని వెల్లడి
- 2022-23 రబీలో 1.06 లక్షల హెక్టార్లలో ఎగుమతి వెరైటీలను సాగుచేశారని, 3.79 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఉందని వెల్లడించిన అధికారులు
- ఆర్బీకేల్లో కియోస్కల సేవలు పూర్తిస్థాయిలో రైతులకు అందాలని, దీనిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలన్న సీఎం
- ఉద్యానవన పంటల మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం
- కొత్త తరహా ఉత్పత్తులు వస్తున్నకొద్దీ.. మార్కెటింగ్ ఉధృతంగా ఉండాలన్న సీఎం
- దీనివల్ల రైతులు తమ పంటలను విక్రయించుకోవడానికి ఇబ్బందులు ఉండవని, మంచి ఆదాయాలు కూడావస్తాయన్న సీఎం

ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్

- ఫ్యామిలీ డాక్టర్ తరహాలోనే ప్లాంట్ డాక్టర్ కాన్సెప్టు వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్న సీఎం
- భూ పరీక్షకోసం నమూనాల సేకరణ, వాటిపై పరీక్షలు, వాటి ఫలితాలను రైతులకు అందించడం, ఫలితాలు ఆధారంగా పాటించాల్సిన సాగు విధానాలపై అవగాహన తదితర జఅంశాలపై ఒక సమర్థవంతమైన ఎస్ఓపీ రూపొందించుకోవాలన్న సీఎం
- ప్రతి ఏటా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఈ పరీక్షలు చేసేదిశగా చర్యలు తీసుకోవాలన్న సీఎం
- జూన్లో ఖరీఫ్ నాటికి పరీక్షల ఫలితాలు ఆధారంగా రైతుకు సాగులో పాటించాల్సిన పద్ధతులపై పూర్తి వివరాలు, అవగాహన కల్పించాలన్న సీఎం
- పంటలకు అవసరమైన స్థాయిలోనే ఎరువులు, పురుగుమందులు ఉండాలన్న సీఎం
- ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్... ఆర్బీకేల కార్యక్రమాలను ఒక దశకు తీసుకెళ్తాయన్న సీఎం

ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, అగ్రిమిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ సలహాదారు తిరుపాల్ రెడ్డి, ఉద్యానవన శాఖ సలహాదారు శివప్రసాద్ రెడ్డి, ఏపీ ఆగ్రోస్ ఛైర్మన్ బి.నవీన్ నిశ్చల్, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, ఉద్యానవనశాఖ కమిషనర్ ఎస్ఎస్. శ్రీధర్, మార్క్ఫెడ్ ఎండీ రాహుల్పాండే, ఏపీఎస్ఎస్డీసీఎస్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ గెడ్డం శేఖర్ బాబు, ఏపీ ఆగ్రోస్ వీసీ అండ్ ఎండీ ఎస్.కృష్ణమూర్తి, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు

## 2024 ఎన్నికల్లో టీడీపీకి వచ్చేవి నాలుగు సీట్లే

అమరావతి, మార్చి 29 (మనం న్యూష్): దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడ్డుకున్న మొదటి నాయకుడు ఎన్టీఆర్ అన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. ఎన్టీఆర్ చనిపోయి 26 ఏళ్ళు పూర్తి అయినా ఇప్పటికీ తెలుగు ప్రజలు గుర్తు చేసుకుంటూనే ఉంటారు. అటువంటి వ్యక్తిని చంద్రబాబు ఎందుకు వెన్నుపోటు పొడవాల్సి వచ్చింది? ఎన్టీఆర్ బతికి ఉండగా ఎందుకు టీడీపీ అధ్యక్ష పదవి నుండి ఆయన్ను చంద్రబాబు సస్పెండ్ చేశాడు. ఎన్టీఆర్ గొప్పతనం గురించి దేశంలో ఉన్న అన్ని పార్టీలు చెబుతాయి. అటువంటి మహానుభావుడి పై చంద్రబాబు ఎందుకు చెప్పులు వేశాడు. ఆయన మరణానికి ఎందుకు కారణం అయ్యావో చంద్రబాబు ఎందుకు చెప్పడు? ఎన్టీఆర్ సిద్ధాంతాల్లో ఒకటి అయినా పాటించావ్‌పేదల పార్టీని పెత్తందార్ల పార్టీగా మార్చావ్. చంద్రబాబు ఒక నీచుడు.. దేవుడు లాంటి ఎన్టీ రామారావును ఆత్మక్షోభ పెట్టావ్. ఎన్టీఆర్ స్థాయిలో రాజకీయాల్లో నిలబడిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి.. కాంగ్రెస్ కు ఆయన దిక్సూచి. కూకటి వేళ్ళతో టీడీపీని పెకిలించిన వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 23మంది ఎమ్మెల్యేలను చంద్రబాబు లాక్కున్నాడు. 2023లో టీడీపీకి 23 సీట్లు వచ్చాయి. ఇది దేవుడి స్క్రిప్ట్ అంటే. చంద్రబాబు మళ్ళీ దేవుడి స్క్రిప్ట్ ఏది అని మొన్న అడుగుతున్నాడు. ఇప్పుడు నలుగురు ఎమ్మెల్యేలను డబ్బులు ఇచ్చి కొన్నావ్. 2024 ఎన్నికల్లో టీడీపీ నాలుగు సీట్లకే పరిమితం అవుతుందని జోస్యం చెప్పారు కొడాలి నాని. ఇది దేవుడి స్క్రిప్ట్. చంద్రబాబు హయాంలో ఏడు సార్లు పార్లమెంటు ఎన్నికలు జరిగితే ఒక్కసారే మెజారిటీ స్థానాలు సాధించాడు. చంద్రబాబు బొంబాయిగాడు. రాహుల్ గాంధీ గురించి స్పందించటానికి రాష్ట్ర ప్రజలకు పనీ పాటా ఏమీ లేదు అనుకుంటున్నారా? మన్మోహన్ సింగ్ ఆర్డినెన్సు తెస్తే చించేసింది రాహుల్ గాంధీ అన్నారు మాజీ మంత్రి కొడాలి నాని.

## సీతారాముల దీవెనలతో సకల శుభాలు కలగాలి

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. భద్రాద్రి, ఒంటిమిట్ట ఆలయాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇంటింటా శ్రీరామనవమి పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. ప్రజలందరికీ సీతారాముల అనుగ్రహం లభించాలని కోరుకుంటున్నానని సీఎం అన్నారు.

## చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

(మొదటిపేజీ తరువాయి)

అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులనుద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. ''41 సంవత్సరాల క్రితం చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29. అధికారం కావాలని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోవాలని పార్టీ పెట్టారు. తెలుగుజాతి కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. తెలుగు జాతి వసుదైక కుటుంబంగా ఉండటం మనందరి అదృష్టం. మానవత్వమే తన సిద్ధాంతమని ఆనాడు ఎన్టీఆర్ చాటి చెప్పారు. ఎన్టీఆర్ తెచ్చిన పాలనా సంస్కరణలు చరిత్రలో ఎక్కడా లేవు. సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం. సంస్కరణలకు మారు పేరు ఎన్టీఆర్. చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశంపార్టీ ఉంటుంది. తెదేపాకు ముందు.. తర్వాత అని తెలుగుజాతి గురించి మాట్లాడే పరిస్థితి'' అని చంద్రబాబు వివరించారు.

**తెలుగు జాతికి పండుగ రోజు: అచ్చెన్నాయుడు**

''యావత్ తెలుగు జాతికి ఇవాళ పండుగ రోజు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగింది. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత తెలుగు జాతి చరిత్ర మారింది. పసుపు జెండా అంటే ఆత్మగౌరవమని గుర్తించాలి. ఎన్టీఆర్ వచ్చాక తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చింది. హైదరాబాద్ సిటీ విదేశాలతో పోటీ పడటానికి కారణం చంద్రబాబు. ఏపీకి ఒక మూర్ఖుడు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రుల దురదృష్టకరం. చంద్రబాబును మళ్లీ సీఎం చేయడానికి ఏపీలో ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో జగన్ పిచ్చెక్కి మాట్లాడుతున్నారు. రాష్ట్రం విడిపోయినా తెలుగువారు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు అభిమతం'' అని అచ్చెన్నాయుడు అన్నారు.

టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, టీడీపీ అండమాన్ అధ్యక్షుడు మాణిక్‌రావు యాదవ్, నందమూరి బాలకృష్ణ, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలు హాజరయ్యారు.

**ఎన్టీఆర్‌కు మరణం లేదు: బాలకృష్ణ**

నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఒక రాజకీయ విప్లవం తెచ్చారని.. అందరిలోనూ చైతన్యం తీసుకువచ్చారని హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సాహసోపేతమైన పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ''పేదల ఆకలి తెలిసిన వ్యక్తి ఎన్టీఆర్. ప్రతి తెలుగు బిడ్డ సగర్వంగా తలఎత్తుకునేలా చేశారు. ప్రజల భవితకు భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ నవజాతికి మార్గదర్శకం.. యువతకు ఆదర్శం. ఎన్టీఆర్కు మరణం లేదు.. నిత్యం వెలిగే మహోన్నత దీపం'' అని అన్నారు.

**ఎన్టీఆర్ వర్సిటీ పేరును మార్చడం దౌర్భాగ్యం..**

ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్ల పథకం ఎన్టీఆర్ తీసుకువచ్చారని బాలకృష్ణ గుర్తుచేశారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేసి సామాజిక సంస్కరణలు తెచ్చారన్నారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. సహకార వ్యవస్థలో సింగల్ విండో విధానం తెచ్చిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. గురుకుల విద్యా బోధన, సంక్షేమ హాస్టళ్లు తీసుకువచ్చారని ఆనాటి విషయాలను ప్రజలతో పంచుకున్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి గుర్తుగా పెట్టిన ఎన్టీఆర్ వర్సిటీ పేరును వైకాపా ప్రభుత్వం మార్చడం దౌర్భాగ్యమని మండిపడ్డారు.

## ప్రతి భక్తుడూ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు

భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) : భద్రాద్రి రామయ్య కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల చర్యలూ చేపట్టారు. స్వామి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడూ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీలు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ, బిస్కెట్స్ ఉచిత పంపిణీ చేయనున్నారు. సేవలు పర్యవేక్షణకు ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను కేటాయించారు. వైద్య సేవల నిర్వహణకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యవసర కేంద్రాల్లో మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు, అంబులెన్స్‌లు, సీపీఆర్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. భక్తులకు సమాచారం అందించుటకు ప్రధాన కూడళ్ళలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి సమాచార కేంద్రంలో స్వామి వారి సేవలు, బస్సులు, రైళ్లు, అత్యవర వైద్య కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్లు వివరాలు తెలియజేయనున్నారు. వీటితో పాటు మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసున్నారు. ఏదేని అత్యవసర సేవలకు భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో 08743-232444 కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు.

## సీనియర్ల రీ ఎంట్రీ..!?

(మొదటిపేజీ తరువాయి)

నాలుగు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకర్గాలతో పాటుగా ఎమ్మెల్యే కోటా ఎన్నిక గెలవటంతో.. ఇప్పుడు జగన్ కౌంటర్ స్ట్రాటజీలతో ముందుకు వెళ్తున్నారు. మంత్రివర్గ ప్రక్షాళనలో భాగంగా అధికారంలోకి వచ్చిన సమయంలో ఏర్పాటైన తొలి కేబినెట్‌లో పని చేసిన కొందరు సీనియర్లను తిరిగి తన టీంలోకి తీసుకోవాలని సీఎం జగన్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో ప్రాంతీయ - సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం తీసుకోనున్నారు. తిరిగి కేబినెట్‌లో తీసుకొనే వారి జాబితాలో కొడాలి నాని, బాలినేని శ్రీనివాసరెడ్డి ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. అదే విధంగా నెల్లూరు జిల్లాలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు పార్టీకి దూరమైన క్రమంలో అదే వర్గానికి చెందిన మరో ఎమ్మెల్యేకు అవకాశం ఇస్తారని చెబుతున్నారు. అయితే, ప్రస్తుతం ఉన్న వారిలో ఎవరిని తొలిగిస్తారనే లెక్కల ఆధారంగా కొత్త వారికి ఛాన్స్ దక్కటం ఆధారపడి ఉంటుంది. టీడీపీ-జనసేన పొత్తు ఖాయంగా కనిపిస్తున్న వేళ.. వారి పొత్తు ప్రధానంగా ప్రభావితం చేసే వర్గాలు - ప్రాంతాలను పరిగణలోకి తీసుకొని మంత్రివర్గ ప్రక్షాళన జరిగే అవకాశం కనిపిస్తోంది. అందులో భాగంగా కృష్ణా జిల్లా నుంచి తిరిగి కొడాలి నాని పేరు తెరపైకి వచ్చింది. అదే సమయంలో గోదావరి జిల్లాలో తోట త్రిమూర్తులకు అవకాశం ఉందనే ప్రచారం సాగుతోంది. కర్నూలు, గుంటూరు, గోదావరి జిల్లాలతో పాటుగా శ్రీకాకుళం జిల్లాల నుంచి మంత్రివర్గంలో మార్పులు ఉంటాయనే అంచనాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు సీఎం ప్రాధాన్యత ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అన్నీ కుదిరితే ఈ నెల 31న మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దీంతో, సీఎం జగన్ తుది నిర్ణయం పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

## రావాల్సిన డబ్బులనే అడుగుతున్నాం

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): సీపీఎస్‌పై ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఏపీ అమరావతి ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో బొప్పరాజు ఉద్యోగులతో సమావేశమయ్యారు. వచ్చేనెల 5 నుంచి చేపట్టబోయే ఉద్యమ వివరాలను ఉద్యోగులకు వివరించారు. చట్టపరంగా ప్రభుత్వం నుంచి రావాల్సిన డబ్బులనే అడుగుతున్నామని బొప్పరాజు చెప్పారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా ప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంభిస్తోందని ఆరోపించారు. పీఆర్సీ నుంచి డీఏ వేరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగికి ఏటా రావాల్సిన డీఏను పీఆర్సీతో కలిపి ఇస్తామనడం తమను మోసం చేయడమేనన్నారు. ప్రభుత్వం తమను అన్నిరకాలుగా మోసం చేస్తున్నందునే వచ్చే నెల 5 నుంచి అన్ని ఉద్యోగ సంఘాలతో చర్చించి ఉద్యమ కార్యాచరణ వెల్లడిస్తామని తెలిపారు.

## జిల్లా కోర్టుల్లో ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. జనవరి 4న కీని విడుదల చేసిన హైకోర్టు.. బుధవారం రాతపరీక్ష ఫలితాలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. ఈ ఉద్యోగ ప్రకటన ద్వారా ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్, ప్రాసెస్ సర్వర్, ఫీల్ అసిస్టెంట్, అసిస్టెంట్ అండ్ ఎగ్జామినర్, స్టెనోగ్రాఫర్ తదితర ఖాళీలను భర్తీ చేయనున్నారు. రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాల్సి ఉంటుంది. స్టెనో, టైపిస్టు, కాపీయిస్టు పోస్టులకు ఎంపికైన వారికి స్కిల్ టెస్టు, డ్రైవర్ పోస్టులకు ఎంపికైన వారికి డ్రైవింగ్ టెస్టును అదనంగా నిర్వహించనున్నట్టు హైకోర్టు ఓ ప్రకటనలో తెలిపింది.

## మే 10న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు..

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం 224 అసెంబ్లీ స్థానాలున్నాయి. ప్రస్తుత శాసనసభ గడువు మే 25వ తేదీతో ముగియనుంది. ప్రస్తుత అసెంబ్లీలో భాజపా సంఖ్యాబలం 119గా ఉండగా.. కాంగ్రెస్‌కు 75, జేడీఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భాజపా వ్యూహాలు రచిస్తుండగా.. రాష్ట్రాన్ని తిరిగి తమ చేతుల్లోకి తెచ్చుకోవాలని హస్తం పార్టీ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్తో పాటు జేడీఎస్ పార్టీ కూడా తొలి విడత అభ్యర్థుల జాబితాలను విడుదల చేశాయి.

## ప్రత్యేక హోదా స్థానంలోనే ప్రత్యేక ప్యాకేజి

(మొదటిపేజీ తరువాయి)

అవతరించినందున 42 శాతాన్ని 41 శాతానికి స్వల్పంగా తగ్గించినట్లు తెలిపారు. పన్నుల్లో వాటా పంపిణీ ద్వారా ఆయా రాష్ట్రాలు ఎదుర్కొంటున్న రెవెన్యూ లోటును పూడ్చడం లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాల్లో 90:10 నిష్పత్తిలో కేంద్రం, రాష్ట్రం భరించడం ఆంధ్రప్రదేశ్కు మంజూరు చేసిన ప్రత్యేక ఆర్థిక ప్యాకేజిలో ఒక అంశం. 2015-16 నుంచి 2019-20 మధ్య కాలంలో విదేశీ ఆర్థిక సంస్థల రుణ సహాయంతో చేపట్టే ప్రాజెక్ట వ్యయాన్ని వడ్డీతో సహా కేంద్రమే చెల్లించడం ప్యాకేజీలో ప్రధాన అంశమని చెప్పారు. ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ పర్వత సానువులను ఆనుకుని ఉన్న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రాల్లో అమలు చేసే కేంద్ర పథకాల వ్యయంలో 90 శాతం కేంద్రం, 10 శాతం ఆయా రాష్ట్రాలు భరిస్తాయని మిగిలిన రాష్ట్రాలలో ఈ నిష్పత్తి 60:40గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## రాజమహేంద్రవరంలో మరో 65 గ్రామాలు విలీనం..

అమరావతి, మార్చి 29 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ఆర్యూడీఏ) పరిధిలోకి మరో 65 గ్రామాలను తీసుకొచ్చింది.. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లోని నాలుగు మండలాల పరిధిలో ఈ 65 గ్రామాలు ఉన్నాయి.. ఈ మేరకు విలీన ఉత్తర్వులు జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ. కోనసీమ జిల్లాలోని రామచంద్రాపురం, కె.గన్నవరం, రాయవరం, కపిలేశ్వరపురం మండలాల్లోని 338 చదరపు కిలోమీటర్ల ప్రాంతం విలీనం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది.. కొత్తగా విలీనమైన నాలుగు మండలాలతో 3142 చదరపు కిలోమీటర్లకు పెరిగిన రుడా పరిధి.. రామచంద్రాపురంలోని 20, కె.గన్నవరంలోని 24, రాయవరంలోని 7, కపిలేశ్వరపురంలోని 14 గ్రామాలను రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా)లో విలీనం చేస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ. మొత్తంగా రాజమహేంద్రవరం నగరానికి చుట్టుపక్కల ఉన్న 65 గ్రామాలను నగరపాలక సంస్థ పరిధిలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది.. ఇక, రాజమహేంద్రవరానికి 'గ్రేటర్' ట్యాగ్ విషయంలో మరో ముందడుగు పడినట్టు అయ్యింది.. ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదన ప్రకారం వేమగిరి, కడియంలను ఆర్ఎంసీలో చేర్చవచ్చు అనే చర్చ సాగింది.వాటితో పాటు సీతానగరం మండలంలోని బొబ్బిలంక, కాటవరం గ్రామాలు కూడా విలీనానికి సంబంధించిన పరిశీలించారు.

## నేడు శ్రీవారి ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం

● మార్చి 31న శ్రీరామపట్టాభిషేకం

తిరుమల, మార్చి 29, మనం న్యూస్: తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 30వ తేదీన గురువారంశ్రీరామనవమిపర్వదినాన్ని పురస్కరించుకుని ఘనంగాఆస్థానంజరుగనుంది. సందర్భంగా సాయంత్రం శ్రీరాములవారు హనుమంత వాహనంపై మాడవీధులలో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. అదేవిధంగా, శ్రీవారి ఆలయంలో మార్చి 31న శ్రీరామ పట్టాభిషేకం నిర్వహిస్తారు. శ్రీరామనవమి సందర్భంగా గురువారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30 నుండి 8 గంటల వరకు హనుమంత వాహనసేవ జరుగుతుంది. ఆ తరువాత రాత్రి 9 నుండి 10 గంటల నడుమ బంగారువాకిలి చెంతశ్రీరామనవమిఆస్థానాన్నివేడుకగా నిర్వహిస్తారు. ఈ కారణంగా సహస్రదీపాలంకార సేవను టిటిడి రద్దు చేసింది. మార్చి 31న శుక్రవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు సహస్రదీపాలంకార సేవ జరుగుతుంది. రాత్రి 8 నుండి 9 గంటల నడుమ బంగారువాకిలి చెంత ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు....

## పాఠశాల వయసు చాలా విలువైనది

● సద్వినియోగం చేసుకొండి

● డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్



వి కోట, మార్చి 29, మనం న్యూస్: : వి.కోట మండలం మరియు పంచాయతీకి సంబంధించిన కరిపల్లి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా యం.డి.హెచ్. ఫౌండేషన్ అధినేత,యువనాయకులు డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల వయసు చాల అమూల్యమైనదని అందరూ సక్రమంగా సద్వినియోగం చేసుకువాలని తెలియజేస్తూ పదవ తరగతి విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు.అందులో భాగంగా గత వారం రోజులుగా పలు క్రీడా పోటీలు,కృత్య పోటీలు యం.డి.హెచ్.ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించి వాటిలో ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు దాదాపు 250 బహుమతులను మరియు విద్యాసంవత్సరం నందు 15 మందికి ప్రతిభా బహుమతులను డా.యం.డి.హెచ్.పవన్ కళ్యాణ్ చేతుల మీదగా అందజేసారు.అందులో భాగంగానే రాబోవు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు మొదటి,రెండవ,మూడవ నగదు బహుమతి మరియు ప్రతిభా అవార్డులు అందజేస్తున్నట్లు తెలియజేసారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్ర రావు,పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సిపాయి విద్య దీవెన



తొట్టంబేడు, మార్చి 29, మనం న్యూస్: మండలంలోని చిట్టత్తూరు గ్రామంలో ఉన్న హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సిపాయి విద్యా దీవెన కానుకలను బుధవారం అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువు తల్లిదండ్రులు గర్వపడే విధంగా పదుల్లో మంచి మార్కులతో పాస్ అవ్వాలని విద్యార్థులను దీవించారు ఉన్నత విద్యలో రాణించాలంటే పదవ తరగతి లో వచ్చే మార్కులతో మీ జీవితం ఆధారపడి ఉంటుందని ప్రతి విద్యార్థి ఒత్తిడికి గురి కాకుండా పరీక్ష హాల్లో ప్రశ్నాపత్రంలోని జవాబులకు ఆన్సర్లను రాయాలన్నారు ప్రతి విద్యార్థి ఉన్నతగా రాణించాలంటే క్రమశిక్షణ ఎంతో అవసరం అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెడ్మాస్టర్ చంద్రశేఖర్ నాయుడు టీచర్లు నరేందర్ రెడ్డి మురళి సర్పంచ్ కృష్ణమూర్తి ఎంపీటీసీ నరసింహులు ఆల్లయ్య సచివాలయ కన్వీనర్ సురేష్ వైయస్ఆర్ సీపీ నాయకులు కృష్ణారెడ్డి తిరుమలరెడ్డి రమణారావు డాక్టర్ బాబురావు చంద్రారెడ్డి దీపక్ రెడ్డి మునిశేఖర్ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి గో సంరక్షణ ట్రస్టుకి లక్ష రూపాయలు విరాళం



కాణిపాకం, మార్చి 29, మనం న్యూస్: శ్రీ స్వామి వారి గో సంరక్షణ ట్రస్ట్ కి విరాళం – 1,01,116/– రూపాయలు, దాత – రాధా కృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు, నెల్లూరు వాస్తవ్యులు, ఆలయ అధికారులకు అందజేశారు వీరికి దర్శన ఏర్పాట్లు చేసి వేద పండితులచే ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, తదితరులు ఉన్నారు.

## ఇద్దరి ఆత్మహత్యాయత్నం

మదనపల్లె, మార్చి 29, మనం న్యూస్ క్రైమ్: వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యకు యత్నించారు. మదనపల్లె పట్టణంలోని ప్యార్ నగర్ కు చెందిన జిలానీ భార్య రేష్మా(35) కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది బుధవారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. అలాగే పట్టణంలోని రెడ్డెప్పనాయుడుకాలనీకి చెందిన సోమశేఖర్ భార్య శ్రావణి(20) అత్త నిర్మలమ్మ పెట్టే వేదింపులు భరించలేక గుళిక మందుతిని ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన వారి వారి కుటుంబీకులు బాధితులను జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం



రామకుప్పం, మార్చి 29, మనం న్యూస్ : రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు పార్టీ వ్యవస్థాపకుడు దివంగీత నేత ఎన్. టి. రామారావు చిత్రపటానకి పూజలు నిర్వహించి 41 వ టి. డి. పీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు టి. డి. పీ జాతీయ అధ్యక్షుడు ఎన్. చంద్రబాబునాయుడు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద టి. డి. పీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి మాజీ అధ్యక్షుడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునస్వామీ టి. డి. పీ కుటుంబ సభ్యులు కలసి జండాని ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పండుగ వాతావరణంగా జరుపుకున్నారు.. నాడు ఆంధ్రప్రదేశ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పై నందమూరి తారకారామారావు 1982 సంవత్సరం మార్చి 29 తేదీ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపించారు పార్టీ ఆవిర్భావం తరువాత తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తన చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలకు రామరాజ్యం తెప్పిస్తానని ప్రచారం సాగించిన 9 నెలలకే ఎన్నికలు జరిగి కాంగ్రెస్ పార్టీపై మెజార్టీ సాధించి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆంధ్రప్రదేశ్ లోకసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 35 స్థానాలు కౌవసం చేసుకొని అందర్నీ అశ్చర్యపరిచింది రాష్ట్ర పేద బడుగు బలహీన వర్గాలకు సేవచేయాలన్న ఆశయంతో కిలో 2 రూపాయల బియ్యం పథకాన్ని అమలుచేశారు గ్రామాల్లో పనిచేస్తున్న కర్ణం మునసభ వ్యవస్థని తొలగించి గ్రామ రెవెన్యూఅధికార్లను నియమించారు మహిళలుకు ఆస్తిలో సమానహక్కు కల్పించి తాలూకాలను రద్దుపరిచి మండల వ్యవస్థని తీసుకోచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు గుండెల్లో చిరస్తాయిగా నిలిచారు 1983 సంవత్సరం ఆగస్టు మాసంలో ఇందిరాగాంధీ సహాయంతో నాదేండ్లబాస్కరరావు ఎమ్మెల్యే లను కొనుగోలు చేసి ముఖ్య మంత్రి పదవిని లాక్కొన్నారు ఎన్. టి రామారావు తనకు ప్రజలు మద్దతు ఉందని మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడంతో 1984 లో ఎన్నికలు జరిగి టి. డి. పీ 200 సీట్లు సాధించి రెండవ సారి ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు 1989 సంవత్సరం ఎన్నికల్లో టి. డి. పీ ఓటమి చెంది మళ్ళీ 1994 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో టి. డి. పీ గెలుపొంది 3వసారి ఎన్. టి రామారావు అధికారాన్ని దక్కించుకొని 2004 వరకు ముఖ్య మంత్రిగా కొనసారు అనారోగ్యానికి గురై అనివార్యకారణాలతో రాష్ట్ర రెవెన్యూ శాఖమంత్రిగా ఉన్న నారాచంద్రబాబూనాయుడు శాసనసభ్యులు మద్దత్తుతో 1995 సంవత్సరంలో ముఖ్య మంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారు ఎన్. టి. రామారావు యెక్క ఆశయసాదనాలను నెరవేర్చలన్న ఆశయంతో చంద్రబాబూనాయుడు తనదైన శైలిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రన్ని స్వర్ణంద్రప్రదేశ్ గా రాజదాని హైదరాబాద్ హైటేక్ సిటీగా తీర్చిదిద్ది పలు అభివృద్ధికార్యక్రమాలకు శ్రీకారం చుట్టి దేశంలోనే నెంబర్ వన్ ముఖ్య మంత్రిగా నిలిచారు.

**గుడిపాలలో......**



గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతలు పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి పూజల నిర్వహించారు టిడిపి ఆవిర్భావ దినోత్సవం టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్య నాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమాద్రి నాయుడు, అనిల్, మురళి, చంద్రమోహన్, రాజా, చిట్టి మందడి, గోపి ,రమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**బంగారుపాలెంలో.....**

మాజీ దిగుంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు స్థాపించిన అధినేత నందమూరి తారక రామారావు ఆవిష్కరణ దినోత్సవం బంగారుపాలి మండలంలోని మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు బాష్మం వంశీ. మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జనార్ధన్ గౌడ్.తెలుగుదేశం పార్టీ వైస్ సర్పంచి తగ్గువారిపల్లి లోకల్ నాయుడు. సింగల్ విండో మాజీ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు. మాజీ సర్పంచ్ కమల్ నాథ్ రెడ్డి. రఘు. మొగలి వెంకటగిరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రశేఖర్. కవి. మొగిలి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మంజునాయుడు. తెలుగు యువత రమేష్. గిరిబాబు. త్యాగరాజు నాయుడు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు బెంగుళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా వెళ్లి




శేషాపురం సమీపమున నందమూరి తారకరామారావు విగ్రహానికి



పూలమాలవేసి జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ పాలాభిషేకం చేస్తూ ఎన్టీ రామారావు చేపట్టిన ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించారు. అనంతరం బుధవారం బెంగళూరు చెన్నై జాతీయ రహదారి మీదగా బంగారుపాలెం చేరుకొని ఎన్టీఆర్ చిత్రపటం ముంచి పూలమాలవేసి పూజలు చేసి కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. అంతకుముందు ఎన్టీఆర్ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జెసిపి శివ. తెలుగుదేశం పార్టీ రైతు నాయకుడు తిమ్మేజిపల్లి రాజేందర్ నాయుడు. తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యదర్శి జాకీర్. నాసిర్. సురేందర్ నాయుడు. నలగాంపల్లి సర్పంచి చిన్నయ్య. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు కృష్ణకుమారి దేవాని. పార్టీ నాయకులు నాయకులు పాల్గొన్నారు

## అక్క, చెల్లెమ్మలకు రూ.6 కోట్ల 68 లక్షల ఆసరా నిధులు పంపిణీ

● చిత్తూరు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

గుడిపాల, మార్చి 29, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అక్క చెల్లెమ్మల కోసం 6 కోట్ల 68 లక్షల రూపాయలను మంజూరు చేసినట్లు జడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు తెలిపారు. గుడిపాల మండల కేంద్రంలోని నరహరిపేట జడ్పీ హైస్కూల్ ఆవరణంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వైయస్సార్ ఆసరా నిధులు పంపిణీ కార్యక్రమాలు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు అయితే మహిళలు స్వచ్ఛందంగా ఎదగాలని లక్ష్యంతోనే వారికి వివిధ రంగంలో అభివృద్ధి చెందే విధంగా ఆసరా పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతే కాకుండా మహిళలు స్వచ్ఛందంగా తమ ఆర్థిక అభివృద్ధిని పెంచుకున్నప్పుడే కుటుంబ పోషణ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. పోషణ నుండి విద్యార్థుల ఎదుగుదల




వరకు రాష్ట్ర ప్రభుత్వమే విద్యా దీవెనకు ఖర్చు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్. ఎంపీడీవో ఉపేంద్ర. వసంతాపురం సర్పంచ్ రజిని, జనార్దన్ రెడ్డి శ్రీధర్ రెడ్డి, నారగల్లు బాబు, శింబు, ఏసీ వేణుగోపాల్ రెడ్డి, ఏపీఎంఈశ్వరి సీసీలు లోకనాథ్ రెడ్డి, హేమచంద్ర రెడ్డి, మల్లీశ్వరి, సంఘమిత్రాలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పనపాకం అభివృద్ధికి కృషి చేస్తా

● డీఆర్ఓ శ్రీనివాసులు



చంద్రగిరి, మార్చి 29, మనం న్యూస్:చంద్రగిరి మండలం పనపాకం పంచాయతి అభివృద్ధి కి తమవంతు కృషిచేస్తామని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసులు అన్నారు. బుధవారం తువ్వసేను వారిపల్లి సత్తెమ్మ గుడి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పనపాక పంచాయతి అభివృద్ధి కోసం జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం పనపాకం హైస్కూలు లో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాసుల అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో డిఆర్ఓ శ్రీనివాసులు మాట్లాడుతూ పనపాకం పంచాయతీ అభివృద్ధి కోసం సీనియర్ సిటిజన్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.తమ పరిధిలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారం కోసం కృషి చేస్తామని, అలాగే రైల్వే, నేషనల్ హైవే పరిధిలో ఉన్న సమస్యను వారిదృష్టికి తీసికెల్లి పరిష్కరించమని కోరతామన్నారు. ముఖ్యంగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కోరుతామని అన్నారు.నేషనల్ హైవే కి సంబంధించి పలు సమస్యలను గ్రామస్తులు లేవనెత్తారని ఇవి పరిష్కరించాలని నేషనల్ హైవే మేనేజర్ వెంకటేశ్వర్లుకు సూచించారు. అయితే నేషనల్ హైవే మేనేజర్ మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ రూల్స్ ప్రకారం పరిష్కరించదగ్గ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా రైల్వేశాఖ డిఇ శేషు మాట్లాడుతూ బోడిగుట్ట వారి పల్లి, తూర్పు పల్లి, వద్ద అండర్ బ్రిడ్జి కోసం సాధ్యా సాధ్యాలను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. స్థానికులు అరిగిల రామచంద్రయ్య, పానేటి చెంగల్రాయులు, లు డిఆర్ఓ శ్రీనివాసులు కి, ఎన్ హెచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు, కి జాతీయ రహదారి నుంచి సర్వీస్ రోడ్డుకు అను సంధానముగా పనపాకం వద్ద బ్రిడ్జి కి ఇరువైపులా డివైడర్ ఏర్పాటు చేయాలని కోరారు. హైవే పనులు పెండింగ్లో ఉన్నాయని అవి పూర్తి అవుతానే సర్వీస్ రోడ్డుకు లింకు రోడ్డును కలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాజశేఖరరెడ్డి,పిఆర్ ఎస్ఇ శంకర్ నారాయణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ విజయ్ కుమార్, డి ఈ, హరిప్రసాద్ రెడ్డి,డిప్యూటీ ఎమ్మార్వోలు ఈశ్వర్,మోహన్ రెడ్డి,ఈవోపీఆర్డి శశిరేఖ,యస్ఐ హిమబిందు,హైస్కూల్ యచ్ యం పురుషోత్తంరెడ్డి, పిఆర్ ఎఈ ఉదయ్ కుమార్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్, సుబ్రహ్మణ్యం, సర్వేయర్ పురుషోత్తం, ఆర్ఐ సులోచనమ్మ, విఆర్వో శ్రీనివాసులు, సచివాలయ కార్యదర్శి శిరీష, సత్యమ్మగుడి సంక్షేమ సంఘం అధ్యక్షులు భూపతిరావు, క్రిష్ణ మూర్తి, అరిగిల్ల రామచంద్రయ్య, పానేటి చెంగల్రాయులు, అమాస నాగేశ్వరరావు, సూరిబాబు, చంద్రశేఖర్, ప్రభాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ ఆయుర్వేద కళాశాలకు మూడు ఐఎస్‌వో సర్టిఫికెట్లు

● ఈవో ఎవి ధర్మారెడ్డి చేతుల మీదుగా ప్రదానం

తిరుపతి (టీటీడీ),మార్చి 29, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద వైద్య కళాశాలకు మూడు విభాగాల్లో ఐ ఎస్ వో సర్టిఫికెట్లు లభించాయి.టీటీడీ పరిపాలన భవనంలో బుధవారం ఈవో ఎవి ధర్మారెడ్డి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ ఈ సర్టిఫికెట్లు అందుకున్నారు. ఆయుర్వేద వైద్య కళాశాలలో విద్యుత్ పొదుపు చేసినందుకు, కళాశాల ఆవరణంలో పచ్చదనం పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు సర్టిఫికెట్లు లభించాయి. అలాగే కళాశాల.నిర్వహణలో ఉత్తమ విధానాలు అమలు చేస్తున్నందుకు మరో సర్టిఫికెట్ లభించాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, ఇతర అధ్యాపకులు, సిబ్బందిని ఈవో ధర్మారెడ్డి ఈ సందర్భంగా అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరం, ఐ ఎస్ వో ప్రతినిధులు శివయ్య, శ్రీమతి మౌళిక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఎస్వీబీసీకి ...**

శ్రీ వేంకటేశ్వర భక్తి చానల్ లో ఉత్తమ విధానాలు అమలు




చేస్తున్నందుకు గాను ఐ ఎస్ వో సర్టిఫికెట్ లభించింది.ఎస్వీబీసీ సి ఈవో షణ్ముఖ్ కుమార్ ఈవో ధర్మారెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.

## పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన



పాకాల, మార్చి 29, మనం న్యూస్: పులిచెర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాకాల మండలం దామల చెరువు సెక్టార్ మొగరాల అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, యుక్త వయస్సు పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే లాభాలను సూపర్వైజర్ మల్లీశ్వరి వివరించారు. పౌష్టికాహారం స్టాల్ ను ఏర్పాటు చేసి మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్య క్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, మహిళలు ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో 22వ సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమం






కుప్పం, మార్చి 29, మనం న్యూస్ : కుప్పం ఇంజనీరింగ్ కళాశాల 22 వార్షికోత్సవం నాగాస్త్రం 2023 ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి ఉయ్యాల జంపాల సినిమా కథానాయకుడు ప్రముఖ యువ సినిమా నటుడు అయినా రాజ్ తరుణ్ పాల్గొన్నారు అయిన తనదైన శైలిలో విద్యార్థులను ఆకట్టుకున్నారు విద్యార్థులతో తన సిని జీవిత విశేషాలను పంచుకున్నారు ఆటలు పాటలు విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బీసీ నాగరాజు మాట్లాడుతూ యువ సినీ నటుడు రాజ్ తరుణ్ కుప్పం ఇంజనీర్ కళాశాలకు రావడం ఆనందగా ఉందన్నారు విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో తమ నైపుణ్యమును మెరుగుపరుచుకోవాలని ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులలో మానసిక ఒత్తిడిని తగ్గించి మనసుకు ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు నాగాస్త్ర 20 23 సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిని విద్యార్థులకు రాజ్ తరుణ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు వార్షిక నివేదికను సమర్పించడం జరిగింది బిసిఎన్ విద్యాసంస్థలు చైర్పర్సన్ శాంతా నాగరాజ్ వైస్ చైర్మన్ సునీల్ రాజ్ సీఈవో సాగర్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని కళాశాల కొరకు విశిష్ట సేవలు అందించి 80 మంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సత్కరించడం జరిగింది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో ఆలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ భాస్కరన్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు విద్యార్థులు,పి ఆర్ ఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

మనం



## జగన్‌తో రంగయ్య
## ఢిల్లీలోని విమానాశ్రయంలో మాటామంతి



అనంతపురం మార్చి 29, మనం న్యూస్: న్యూఢిల్లీ పర్యటన కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని న్యూఢిల్లీ లోని విమానాశ్రయం లో మర్యాద పూర్వకంగా అనంతపురం ఎంపీ తలారీ రంగయ్య కలసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు విషయాలను సీఎంతో ఎంపీ రంగయ్య చర్చించినట్లు తెలిసింది.

## బళ్లారి సిటీ కార్పొరేషన్ మేయర్‌గా, డి త్రివేణి, ఉప మేయర్‌గా జానకమ్మ ఎన్నిక




బళ్లారి మార్చ్ 29, మనం ప్రతినిధి బళ్లారి సిటీ కార్పొరేషన్ మేయర్ ఉపమేయర్ ఎన్నికలు బుధవారం సిటీ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రశాంతంగా ముగిశాయి. మేయర్ గా, డి త్రివేణి, ఉపమేయరుగా కాంగ్రెస్ అభ్యర్థులు జాన కమ్మ ఎన్నికయ్యారు. సిటీ కార్పొరేషన్ చరిత్రలో అతి చిన్న వయసు కల 23, యువతి మేయర్ స్థానానికి ఎన్నికల కావడం ప్రత్యేక గమనార్హం. బుధవారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో, మేయర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన 3 మంది నామినేషన్ వేయగా, బిజెపి నుండి ఒక అభ్యర్థిపోటీ చేశారు. నామినేషన్ ఉపసంహారణలో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ నుంచి విరమించుకోవడంతో, కాంగ్రెస్ బిజెపిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి డి. త్రివేణి కి అత్యధిక ఓట్లు 28 మంది కార్పొరేటర్ల చేతులెత్తడంతో, డి త్రివేణి జానకమ్మలు ఎంపికైనట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన కృష్ణ వాజ్పేయి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన మేయర్, ఉపమేయర్లను, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభినందించారు.

## 104 సేవలు సద్వినియోగం చేసుకోండి

గోరంట్ల మార్చి 29 మనం న్యూస్ గోరంట్ల పట్టణ ంలోని చౌడేశ్వరి కాలనీ ఐదవ సచివాలయం ఏరియాలో బుధవారం 104 వాహనం ద్వారా డాక్టర్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో ఇంటి వద్దకే ఎఫ్.పి. ఎస్ ప్రోగ్రాం ద్వారా ఉచిత వైద్యం అందించారు. ఈ ప్రోగ్రాం నందు గర్భవతులు, బాలింతలు, మంచానికి పరిమితమైన వ్యాధి గ్రస్తులు కోసం104 ఆరోగ్య సిబ్బంది వారి ఇంటికి వద్దకు వెళ్లి వైద్య చికిత్సలు నిర్వహించారు. అలాగే షుగర్, బిపి, చిన్న చిన్న వ్యాధులకు చికిత్స అందిచడం జరుగుతుందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 98 మంది పేషెంట్లకు చికిత్స అందించడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ సత్యనారాయణరావు , భాగ్యలక్ష్మి (పి హెచ్ ఎన్), ప్రభాకర రెడ్డి (ఎంపీ హెచ్ ఎస్), మీనాక్షి (ఎం పి హెచ్ ఎస్) గాయత్రి (ఎం ఎల్ హెచ్ పి) ఏ. అనిత (ఏఎన్ఎం), ఆశావర్కర్లు సువర్ణ, శాంత, నాగమణి, వరలక్ష్మి, డిజిటల్ ఆపరేటర్ జనార్ధన్ మరియు రంగనాథం పాల్గొన్నారు.

## భావితరాల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

గార్లదిన్నె మార్చి 29 మనం న్యూస్: తెలుగు ఆత్మగౌరవాన్ని నలుదిశలకూ చాటిన తెలుగుదేశంపార్టీ ప్రజల కోసం పరితపించే పార్టీ భావితరాల భవిష్యత్ కోసం అహర్నిశలు కృషి చేసే పార్టీ తెలుగుదేశం అని బండారు శ్రావణి శ్రీ అన్నారు. మన తెలుగుదేశం పార్టీ 41 వసంతాలు పూర్తి చేసుకు సందర్భంగా బండారు శ్రావణి శ్రీ గారి స్వగృహం నందు తెలుగుదేశం పార్టీ కుటుంబలతో కలిసి జెండా వందనం చేసి తెలుగుదేశం పార్టీ సభ్యులందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన శింగనమల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవం

అనంతపురం సిటీ మార్చి 29, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం అనంతనగరంలో అట్టహాసంగా సాగింది. తెదేపా పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు ఆవిర్భవించిన పార్టీ 41 వసంతాలు పూర్తి నిండిన సందర్భంగా రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించి, పూలమాలలు వేయడం అయినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు అనంతపూరము అర్బన్ బ్యాంక్ చైర్మన్ జేఎల్ మురళీధర్, బుగ్గయ్య చౌదరి, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్. అర్బన్ బ్యాంకు వైస్ చైర్మన్ బోయ కృష్ణ కుమార్, మణికంత బాబు .రాష్ట్ర మైనారిటీ అధికార ప్రతినిధి ఫిరోజ్. రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి సైపుద్దీన్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ .సద్దల చెన్నప్ప. చెక్క నాగేంద్రబాబు. డిష్ ప్రకాష్. చాకలి పరమేష్. అశోక్ నగర్ నారాయణ స్వామి. రామకృష్ణ ఎన్ బి కే టౌన్ .ప్రెసిడెంట్ మార్కెట్ శ్రీధర్. శ్రీనివాసులు. ఎర్రి స్వామి. వడ్డే వెంకటేష్. పిఎన్ రాజు. మదన్మోహన్ .ఇస్మాయిల్. కేశవ.జాఫర్ పవన్ .భాష.రమాదేవి .నూర్జహాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సజావుగా సాగిన కౌన్సిల్ సమావేశం

- పట్టణ సమస్యలపై కౌన్సిలర్ల వినతులు
- మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల



ధర్మవరం మార్చి 29 మనం న్యూస్ పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం సజావుగా జరిగాయని మున్సిపల్ చైర్మన్ లింగ నిర్మల, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. తొలుత అజెండాలోని 76 అంశాలపై, మరో మూడు ప్రత్యేక అజెండాలపై కౌన్సిలర్లతో చర్చించి తీర్మానం చేశారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు పలు సమస్యలను చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకొని రాగా, వాటిని అతి త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. మునిసిపల్ వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, కౌన్సిలర్లు కేత లోకేష్, గజ్జల శివ, తదితరులు మాట్లాడుతూ పండుగలు వచ్చినప్పుడు పట్టణంలో నీటి పంపిణీ సరిగా లేదని ప్రజల ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. అనంతరం కమిషనర్ స్పందిస్తూ గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఎటువంటి లోపాలు లేకుండా ప్రజలకు నీటిని అందిస్తామని, పార్నపల్లి నీటి పంపింగ్ కేంద్రంలో విద్యుత్ కోత ఉన్నందున ఈ సమస్య ఏర్పడిందని వారు తెలిపారు. ప్రజలు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని వారు తెలియజేశారు. అదేవిధంగా స్మశాన వాటికలో చెత్తాచెదారంతో పాటు, అపరిశుభ్రమైన నీరు చేరుతోందని వాటిని వెంటనే తొలగింప చేసి శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు తెలియజేశారు. అదేవిధంగా చిన్న జెసిబిలు మరమ్మత్తులు ఉన్నందున, వాటిని కూడా త్వరగా మరమ్మతులు చేయించి, పట్టణ పరిశుభ్రతకు ఉపయోగించడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు. అదేవిధంగా వాటర్ ప్లాంట్స్ వాహనాలు అధికవైన సౌండ్తో వార్డులలో తిరుగుతోందని, ప్రజలు అనేక ఇబ్బందులు కూడా పడుతున్నారని తెలిపారు. ఆర్ఓ ప్లాంట్లులలో ఫిల్టర్ంగు సరిగా జరగడంలేదని వెలువెంటనే ఆర్వో ప్లాంట్ యాజమాన్యంతో సమావేశపరిచి ప్రజల ఆరోగ్యాలను కాపాడవాలని తెలిపారు. అంతేకాకుండా ఆరో ప్లాంట్ వారు ప్రజలకు అందించే ఫిల్టర్ వాటర్ ను అధిక రేట్లతో కూడా విక్రయిస్తున్నాడం దానిని కూడా వారి దృష్టికి తీసుకొని వచ్చారు. అనంతరం కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫిల్టర్ వాటర్ నాణ్యమైనగా ఉండేటట్లు చర్యలు చేపట్టి ప్రజలకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రతి పండుగకు ప్రజలకు నీరు సకాలంలో అందించే విధంగా ఇంజనీరింగ్ విభాగాల అధికారులు చర్యలు చేపట్టాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. నూతనంగా పట్టణములో నిర్మించిన స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ తోపాటు బోర్డ్ కూడా పెట్టించాలని కౌన్సిలర్లు తెలిపారు. పట్టణములోని ఆర్వో ప్లాంట్ యజమానులు అందరూ కూడా ఒకే ధరతో మినరల్ వాటర్ను ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టాలని చైర్మన్ లింగం నిర్మల మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. మొత్తం మీద పట్టణంలోని పలు సమస్యలతో పాటు అజెండాలోని అన్ని అంశాలకు కౌన్సిలర్లు అందరూ కూడా తమ ఆమోదంతో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పెనుజురు నాగరాజు (సాయిరాం), మున్సిపల్ అధికారి శ్యామ్ రాజ్, ఇంజనీరింగ్ విభాగం డి ఇ వన్నూరప్ప, ఏఈలు ప్రతాప్, హరీష్, రోహిణి, సానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా, టీపిఓ రెహమాన్, వార్డు కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

బ్రహ్మసముద్రం.మార్చి.29.(మనం న్యూస్) బ్రహ్మసముద్రం మండల కేంద్రము నందు తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు గారి సూచనలతో మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కన్వీనర్ పాలమండ్ల శ్రీరాములు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ నిర్మాత స్వర్గీయ నందమూరి తారకరాముగా రావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తెలుగు వారి ఖ్యాతిని గౌరవాన్ని దేశం నలుమూలల వ్యాపింపజేసిన ఘనుడు నందమూరి తారక రామారావు బడుగు



బలహీనవర్గాలకు సముచిత స్థానం కల్పించి దేశ విదేశాల్లో సైతం తెలుగు వారి గౌరవాన్ని జయకతను ఎగరవేసింది అతనొక్కడే అతడే నందమూరి తారకరామారావు పరిపాలన పరిపాలన వికేంద్రీకరణలో భాగంగా సమితి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వాన్ని అందుబాటులో ఉంచి ప్రజలకు న్యాయం చేశాడని కొనియాడారు . మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు మరియు తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేశాడు విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టాడు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీమప్ప మాజీ మండల కన్వీనర్ కేశవరెడ్డి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి గురుగౌడ పార్టీ ఎలా అనిపించింది అంశాలపై ప్రజలకు తెలియజేశాడు ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు క్లస్టర్ ఇన్చార్జి నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి బీమప్ప మాజీ సర్పంచ్ మాజీ మండల కన్వీనర్ కేశవరెడ్డి తెలుగుదేశం రైతు సంఘం కార్యదర్శి గురు గోల మాజీ జెడ్పిటిసి చెన్నప్ప సీనియర్ నాయకుడు లక్ష్మీపతి వెస్ట్ కోడిపల్లి సీనియర్ నాయకుడు పరమేశ్వరప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ మాజీ సర్పంచి తెల్లారి పరమేష్. బూత్ కన్వీనర్ మోహన్ రెడ్డి చంద్రశేఖర అప్ప మాజీ డీలర్ ఎల్లప్ప మాజీ డీలర్ ఈశ్వర్ రెడ్డి. టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

కుప్పం, మార్చి 29, మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో 11 గంటలకు తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది మరియు రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో109 మంది శిబిరంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొని ముందుగా నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి, తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగినది.. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి పి యెస్ ముని రత్నం మాట్లాడుతూనేటికీ తెలుగుదేశం పార్టీ 41 వసంతాలు పూర్తిచేసుకుని 42వ వసంతంలోని అడుగు పెట్టింది 1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీఆర్ చేతుల మీదుగా తెలుగుదేశం పిలుస్తోంది రా కదలిరా అనే నినాదంతో పార్టీ ఆవిర్భవించింది అని. ఆనాడునందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో వారి చేతుల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీది ఘనమైన



చరిత్ర అని, పేదల జీవితాలకు పెన్నిధిగా అన్నదాతలకు ఆశాదీపంగా ఆడపడుచులకు అన్నగా బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాల ఎన్నో తెచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమే అని, నీతివంతమైన రాజకీయాలతో దేశంలోనే ప్రాంతీయ పార్టీలకు సముచిత గౌరవాన్ని భాగస్వామ్యాన్ని కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని పేద ప్రజలు ఆకలితో పడుకోకూడదనే అన్న నందమూరి తారక రామారావు కిలో రెండు రూపాయలకే బియ్యం అందించారని పేదలకు పక్కా ఇల్లు కట్టించారని రైతులకు 50కె ఆర్ స్కోర్ విద్యుత్తు అందించింది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అని అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఎస్సీ, ఎస్టీలకు సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి సంక్షేమ పాలనకు బాటలు వేసింది తెలుగుదేశం పార్టీ అని. అలాగే ఆడపడుచులకు ఆస్తిలో సమానహక్కుతోపాటు విద్యా ఉపాధి రాజకీయ సామాజిక రంగాలలో అవకాశం కల్పించింది, రాజకీయాలలో కూడా ఆడపడుచులు ముందుండాలని వారికి కూడా ఉన్నత పదవులు ఇచ్చి సత్కరించి తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌దే ఆవిర్భావ దినోత్సవంలో తెలుగు తమ్ముళ్లు

బుక్కరాయసముద్రం( మనం న్యూస్) తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం , జన చైతన్య నగర్ కాలనీ యందు టీడీపీ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలో పెద్దలు, వృద్ధులు ఎన్టీఆర్ అభిమాని బెస్త సాలమ్మ కేక్ కోశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బాబా ఫక్రుద్దీన్ వలి మాట్లాడుతూ పేదలకు రెండు రూపాయలకే కే.జి. బియ్యం పథకం అమలుకు ఆ రోజుల్లో ఎంతో ఆదరణ లభించింది. వృద్ధులు కు నెల నెల పెన్షన్ ఎన్టీఆర్ అమలు చేశారు. పేదలకు పక్కా ఇండ్ల కార్యక్రమం చేపట్టారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఎన్టీఆర్ రేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ నాయకులు తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్ వలి, జిల్లా తెలుగు మహిళా కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి అంచల రంగమ్మ, జిల్లా టి.యన్. టి.యూ.సి. నాయకులు హట్టు ఖాదర్ వలి, జిల్లా టీడీపీ మైనార్టీ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి పూల బాబా ఫక్రుద్దీన్, మండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు టోపి బాష, జిల్లా మైనార్టీ నాయకులు హట్టు మహమ్మద్ రఫీ, మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ శిలార్ బాష, మహిళా నాయకులు పూల శంషాద్, షేక్ జుగ్ను, అంచల మునీరా, చాపల మాబున్ని, బీసీ నాయకులు దూదేకుల మహబూబ్ బాష, ఆటో బాష, షేక్ షేక్షావలి, తెలుగు యువత నాయకులు పూల మాబు, అంచల మాబు, చాపల మాబు, సలీమా, రసూలుబీ, మాబు జాన్, సంచుల బాష, అంచల ఖాసీం వలి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

హిందూపురం రూరల్ మనం న్యూస్ మార్చి 29 హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హిందూపురం రురల్ మండలం లోని తూముకుంట చెక్ పోస్ట్ మరియు మిట్టమీదపల్లిలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద రురల్ మండలం అధ్యక్షుడు అశ్వర్థనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి జోహార్ ఎన్టీఆర్ అమర్ రహే ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి మిట్టమీదపల్లిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూడు గూడు గుడ్డ నినాదంతో పేద బడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడాలి అనే మంచి సంకల్పంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. సమాజమే దేవాలయం పేద ప్రజలే దేవుళ్ళు అంటూ పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలలోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి అనేక సంస్కరణతో ప్రజల మన్నులను పొందిందన్నారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పార్టీ ఎంతో వైభవం గా వెలిగిందన్నారు. అలాగే అనేక సంక్షోభాల్ని తట్టుకొని ప్రజల పక్షాన నిలబడిందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు అశ్వర్థనారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఆదినారాయణ, సర్పంచ్ చక్కీరప్ప, హనుమంతరాయప్ప, మాజీ సర్పంచ్ ఫూ రాము, శ్రీరామప్ప, అరుణాచలరెడ్డి, ప్రదీప్, ఆదినారాయణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మూర్తి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవంకలో చలివేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ చలపతి

మదనపల్లి, మార్చి 29, మనం న్యూస్ ప్రతినిధి: మదనపల్లి రూరల్ మండలం, కురవంకలో బుధవారం సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చలపతి మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు ఎక్కువగా ఉండటంతో ప్రజల ఆరోగ్య దృష్ట్యా స్వచ్ఛమైన చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వివిధ పనుల దృష్ట్యా గ్రామ సచివాలయంకు వచ్చే ప్రజల సౌకర్యార్థం చల్లటి తాగునీరును ఏర్పాటు చేశామని చెప్పారు. ఎండల తీవ్రత తగ్గేంతవరకు ఈ చల్లటి పానీయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.గ్రామ సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తల్లీకుమారుడిపై దాడి

మదనపల్లె, మార్చి 29, మనం న్యూస్ క్రైమ్: చిన్నవివాదం కారణంగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తల్లీ కుమారుడిపై దాడి చేశారు. మదనపల్లె మండలం చీకిలబైలుకు చెందిన అమరేంద్ర(43) వ్యవసాయం చేస్తుండేవాడు. ఈనేపథ్యంలో మంగళవారం రాత్రి అదే ఊరికి చెందిన బోడెన్న, అతని కుటుంబీకులు కలసి అమరేంద్రతో గొడవ పెట్టుకుని మూకుమ్మడిగా దాడి చేశారు. అలాగే కుమారుడికి అడొచ్చిన అమరేంద్ర తల్లి రమణమ్మ (66)పై కూడా దాడి చేశారు. కాగా గ్రామస్తులు గాయపడిన తల్లీకుమారుడిని 108 వాహనంలో జిల్లా ఆస్పత్రికి తరలించారు. అయితే ఇంటి వద్ద చెత్త చెదారం పడి అపరిశుభ్రంగా ఉందని వేరేవాళ్లకు చెబుతుండగా, తన గురించే చెబుతున్నాడని అనుమానం పెట్టుకున్న బోడెన్న కుటుంబ సభ్యులతో కలసి తనపై దాడి చేసినట్లు బాధితుడు చెబుతున్నాడు.

# పేదల పక్షపాతి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, మార్చి 29, మనం న్యూస్: పేద ప్రజల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ పేదల పక్షపాతిగా మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాల్లో భాగంగా బుధవారం తిరుపతి ఇందిరా మైదానంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న స్వయం సహాయక సంఘాలు బ్యాంకు ద్వారా పొందిన రుణము మాఫీ గురించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చుటకు నాలుగు విడుతలగా పొదుపు సంఘాలలో సభ్యుల పేరు మీదుగా 2019 ఏప్రిల్ నాటికి నిల్వ ఉన్న ఋణము బకాయిలు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే చెల్లిస్తున్నదని, ఇప్పటికే వైయస్సార్ ఆసరా రెండు విడుదలగా 15,84,05 6 సంఘాలకు 1 కోటి 56 లక్షల 62 వేల 834 మందికి, 12758.28 కోట్లు ఇదివరకే జమ చేయడం జరిగిందని, ఇప్పుడు మూడో విడతగా




7,98,395 సంఘాలకు 78,94,169 మందికి 6,419.89 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్న జగన్ మోహన్ రెడ్డిపై అక్కసుతో చంద్రబాబునాయుడు అసత్య అరోపణలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాడని, ప్రజలు చంద్రబాబును నమ్మే స్థితిలో లేరని చెబుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రజా పాలన పట్ల ప్రజలు విశ్వాసంతో వున్నారని తెలిపారు. ప్రజలంతా ఆలోచించి ప్రజా పరిపాలన సాగిస్తున్న జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఇప్పటికే రెండు విడుతలుగా అర్హత పొందిన 3227 సంఘాల్లోని 28763 మందికి 126.32 కోట్లు మంజూరు అయ్యాయని, మొదటి రెండు విడతలుగా 63.16 కోట్లు ఇదివరకే జమ చేయడం జరిగిందని, నేడు మూడో విడతగా 31.58 కోట్లు మంజూరైనాయని కమిషనర్ అనుపమ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటి సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్లు దొడ్డారెడ్డి ప్రవళ్ళికా రెడ్డి, రామస్వామి వెంకటేశ్వర్లు, తిరుపతి మునిరామిరెడ్డి, ఆంజినేయులు, నారాయణ, దూదికుమారి, ఆధం రాధాకృష్ణా రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు రుద్రరాజు శ్రీదేవి, అదనపు కమిషనర్ సునీత, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మెప్మా రాధమ్మ, కృష్ణవేణి, వైసిపి నాయకులు తొండమనాటి వెంకటేష్ రెడ్డి, తలారి రాజేంద్ర, తాళ్ళూరి ప్రసాద్, వెంకటేష్ రాయల్, గీత తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో బొజ్జల బృందమ్మ



తొట్టంబేడు, మార్చి 29, మనం న్యూస్: మండలంలోని ఇలగనూరు పంచాయతీలో దివంగత నేత గురవయ్య నాయుడుగారి రైస్ మిల్లు వద్ద తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు సూచనలతో మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి గారి సతీమణి బొజ్జల బృందమ్మ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టిన తరువాత సీనియర్ నాయకులను, మహిళలను శాలువాలతో సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు గారు తొమ్మిది నెలల్లో పార్టీని స్థాపించి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా వెలిగి, రెండు రూపాయలకే కిలో బియ్యం, తెలుగు గంగ నీరు అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందని కొనియాడారు. బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి ఎంతో మంది పేదల గుండెల్లో ఎంతోమందికి చట్టసభల్లో ప్రాతినిత్యం కల్పించినటువంటి మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు గారిని స్మరించుకోవడం పూర్వజన్మ సుకృతంగా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ పాల సొసైటీ చైర్మన్ రావిళ్ళ ముని రాజా నాయుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, భాస్కర్, మెరిమి వెంకటసుబ్బయ్య, సాలి రాజా, ఫాల్గుణ, ఉప్పు తొట్టి పెంచలయ్య, కమలాకర్, రమాదేవి, హైమావతి, రమణమ్మ, కరీముల్లా, వెంకట రమణ, సుబ్రహ్మణ్యం, కొణతనేరి విజయ్, గుర్రప్ప, సునీల్, మురళీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మునిరత్నం, కంచనపల్లి మోహన్, రాజేంద్ర, తొట్టంబేడు బాల సుబ్రహ్మణ్యం, భాస్కర్, సింగమాల గురవయ్య, కుప్పయ్య, శంకర్ నాయుడు,మధు నాయుడు, పవన్, రాజేష్, ప్రభాకర్ నాయుడు, రామానాయుడు, పురుషోత్తం నాయుడు, తాతయ్య, శ్రావణ్, పోతు గుంట పోలయ్య నాయుడు, చలపతి నాయుడు, మనోహర్ నాయుడు, కొన్నలి గురునాథం, ప్రభాకర్, చెంచయ్య మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

- ఆత్మ రక్షణ కోసం కరాటే అవసరమని డాక్టర్ ఎన్ సేతు సూచన..









మదనపల్లి, మార్చి 29, మనం న్యూస్ ప్రతినిధి: విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు బుధవారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్ సేతు హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రం బెల్టు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ సేతు మాట్లాడుతూ విద్యార్థులు నేటి పరిస్థితులలో చదువుతో పాటు ఆటపాటల్లో కూడా రాణించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు కరాటే విద్య ఎంతో అవసరమని, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసునుంచే కరాటే శిక్షణ ఇప్పించడం ద్వారా పిల్లలకు ఆరోగ్యం, ఏకాగ్రత, క్రమశిక్షణ అలవడుతుందని విద్యార్థులు విద్యలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని అన్నారు. గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఎ.ఆర్. సురేష్ మాట్లాడుతూ కరాటే వల్ల సంపూర్ణ ఆరోగ్యం, ఆత్మస్థైర్యం, ఆత్మవిశ్వాసం,ఆత్మ సెర్యం, ఆత్మ విశ్వాసం, శారీరక ధృఢత్వం, ఆత్మరక్షణ, క్రమశిక్షణ లభిస్తుందని ప్రస్తుత సమాజంలో విద్యార్థినీలు తప్పనిసరిగా కరాటే విద్యను నేర్చుకోవాలన్నారు. బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విజేతలుఆరంజ్ బెల్ట్.. బి .రెడ్డి పల్లవి, బి. పల్లవి ,సి.హెచ్. హరికృష్ణ , ఎం.వంశీ,జీ. ధీరాజ్ సాయి. ఎల్లో బెల్ట్.. డి . శశాంక్ , ఈ .నగప్రణతి ,ఎస్ శిరీష , పి.సరితా రెడ్డి, ఓ .తులసి రెడ్డి,ఏస్ . బషీద్, పి . మహమ్మద్ ఉస్మాన్, ఎస్ . సాహిల్ బాషా , ఎస్ .ఎం . ఉమయిర్ కషిఫ్, జీ . రెడ్డి శేఖర్ ,ఏస్ ఇమాన్ వల్లి, హెచ్. ఓం ప్రకాష్, కె .పృథ్వీరాజ్, ఎస్ అఫ్జల్ భాష. అప్రిసియేషన్ సర్టిఫికెట్ : పి.నీలాక్షరి, కె.లాస్య, పి.రుద్ర తన్విహా, ఎస్. అప్రా అంజుమ్, కే.కార్తికేయ, పి. పూర్ణేందు, బి. తేజిత్.మీరందరూ అద్భుతమైన నైపుణ్యాన్ని ప్రదర్శించినందుకు డాక్టర్ ఎన్ సేతు అభినందించి ఆయన చేతుల మీదుగా బెల్ట్ గ్రేడింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కరాటే క్లబ్ జనరల్ సెక్రెటరీ సీనియర్ ఇన్స్పెక్టర్ సెన్సాయి మం.మణిసాయి, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## నీయోలింక్ కంపెనీ నందు మహిళా కార్మికులకు అస్వస్థత....



రేణిగుంట, మార్చి 29, మనం న్యూస్: రేణిగుంట ఐటీ హబ్ లోని కార్బన్ నియోలింక్ కంపెనీలో బుధవారం మంది మహిళా కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. కంపెనీలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో ఏసీలు పనిచేయకపోవడం వల్ల ఆ ప్రాంతంలో ఊపిరి ఆడడం కష్టంగా మారిందని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు. ఈ క్రమంలో 11 మంది అస్వస్థతకు గురయ్యారు. తక్షణం స్పందించిన కంపెనీ ప్రతినిధులు వీరిని సమీపంలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్కు హుటాహుటిను తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు డైరెక్టర్ హెచ్ ఆర్ డాక్టర్ నాగరాజు, జేఈవో డాక్టర్ ఎన్ నవీన్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో వైద్య సేవలు అందించారు. దీంతో పదిమంది కోలు కున్నారు. కె.వి.బి.పురంకు చెందిన ఓ మహిళకు వైద్యులు ఐసీయూలో అత్యవసర చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉంది. ఆర్ జి టి 1. చికిత్స పొందుతున్న మహిళా కార్మికులు.

## అంతర్జాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- ఎస్ఐ మునిస్వామి
- అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ నేరస్తుని అరెస్టు చేసిన పోలీసులు



శాంతిపురం, మార్చి 29, మనం న్యూస్: సామాజిక మాధ్యమాలలో ఉద్యోగ ప్రకటన ద్వారా పార్ట్ టైం మరియు ఫుల్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఓ మహిళ బ్యాంకు ఖాతా నుండి సొమ్ము కాజేసిన సైబర్ క్రైమ్ నేరగాడిని బుధవారం రాళ్ళబుదుగూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ మునిస్వామి కథనం మేరకు మండల పరిధిలోని శివ కురుబూరు గ్రామానికి చెందిన అమరావతి అనే మహిళ సామాజిక మాధ్యమంలో ఆన్లైన్ ఉద్యోగ ప్రకటన చూసి వారు ఇచ్చిన మొబైల్ నంబర్లకు ఫోన్ చేయగా కొన్ని బ్యాంకు అకౌంట్ నెంబర్లతో యూపీఐ ఐడి లింకులను పంపి నగదు పంపాలని కోరారు. అనంతరం ఆమె బ్యాంకు ఖాతాలోని సుమారు 1లక్షా 73వేలరూపాయలను కాజేశారు.మోసపోయానని గ్రహించిన మహిళ రాళ్లబూదుగూరు పోలీసులకు పిర్యాదు చేయగా దర్యాప్తు ప్రారంభించిన రాళ్ళబుదుగురు ఎస్సై డి మునిస్వామి, కుప్పం ఎస్ఐ శివకుమార్, పల్లి ఎస్ఐ రామాంజనేయులు బృందంగా ఏర్పడి దేశ రాజధాని ఢిల్లీ నుండి ఈ సైబర్ ముఠా నేరాలకు పాల్పడుతున్నట్టు పసిగట్టారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్ల నేతృత్వం లోని బృందం ఢిల్లీ వెళ్లి నేరస్తుడిని చాకచక్యంగా పట్టుకుని రాళ్లబూదుగూరు తీసుకొచ్చారు.నిందితుడిని విచారించి కోర్టులో హాజరుపరచనున్నట్టు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే ఉద్యోగ ప్రకటనలు,లాటరీ,ఉచిత బహుమతులు,ఉచిత మొబైల్ రిఛార్జులు వంటి ఆకర్షణీయ మోసపూరిత ప్రకటనలను చూసి మోసపోవద్దని రాళ్ళబుదుగురు ఎస్ఐ డి మునిస్వామి కోరారు.

## శ్రీరామనవమి సందర్భంగా విన్నూతమైన పూరి ఆర్ట్స్




కుప్పం, మార్చి 29, మనం న్యూస్: శ్రీ రామ నవమి పండగ సందర్భంగా కుప్పం కి చెందిన కళాకారుడు పూరి ఆరట్స్ ( పురుషోత్తం) సాల్ట్ ఆర్ట్ అద్భుతంగా వెయ్యడం జరిగింది హనుమంతుడు శ్రీరామ లక్ష్మణులను అయోధ్య రామ మందిరానికి తీస్కో వస్తున్నట్టు చిత్రం రూపొందించటం ప్రజల ను బాగా ఆకట్టుకొంటుంది ఈ ఆర్ట్ శ్రీరామనవమి సందర్భంగా వెయ్యడం జరిగిందని పురుషోత్తం తెలిపారు


## ఘనంగా తెలుగుదేశం 41వ ఆవిర్భావ దినోత్సవం

పాకాల, మార్చి 29,మనం న్యూస్: తెలుగు వారి ఆత్మ గౌరవమే ధ్యేయంగా స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా పాకాల లో ఘనంగా నిర్వహించారు. పాకాల చిత్తూరు క్రాస్ లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి ఆయన తెలుగుజాతికి చేసిన సేవలను స్మరించు కున్నారు.తెలుగు దేశం నాయకులు,కార్యకర్తలు, అభిమానులు మిఠాయి లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.



ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులుపల్గుణ వీ వెంకటేష్ బాబు, సురేష్, బాల నాగేష్,నా.మోహన్, మోహన్ నాయుడు, కనక రాజు, చలపతి,సావిత్రి, గౌతమిరమేష్, రాజ్యలక్ష్మి,మోహన్ కృష్ణ,ప్రసాద్ రావు,మర్యాద నాయుడు, అరుణ,విజయలక్ష్మి, చిన్నబ్బ నాయుడు, ఇలియాస్,గోకుల్, అనంత నేని బాలాజీ,వినోద్,గజ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ యోగ కోచ్ అవార్డు అందుకున్న గణేష్




కుప్పం, మార్చి 29, మనం న్యూస్: కుప్పం పట్టణానికి చెందిన గణేష్ ప్రభుత్వ ఆయుర్వేదిక్ యోగా నిర్వాకులు గణేష్ పంజాబ్ లోని పటియాలలో స్పోరట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోరట్స్ ఆధ్వర్యంలో నేషనల్ యోగ కోచ్ గా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని యోగా నిపుణుల ద్వారా యోగ కోచ్ అవార్డు ను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ యోగాను ముందుకు సాగిస్తూ ప్రతి ఒక్కరు దైనందుకు జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని తెలియజేశారు.

## ఏప్రిల్ 3 నుండి 18 వరకు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు

తిరుపతిటౌన్, మార్చి 29, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3 నుండి 18 వరకు ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో అమరావతి నుండి గౌ. విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్య ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమీషనర్ పాఠశాల విద్య సురేష్ కుమార్ సంబంధిత శాంతి భద్రతల డి.జి, రాష్ట్ర ఆర్టీసీ తదితర అధికారులతో కలిసి వర్చువల్ విధానంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, జిల్లా విద్యా శాఖాధికారులతో పరీక్షల ఏర్పాట్ల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించగా తిరుపతి జిల్లా నుండి కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారు మంత్రికి వివరిస్తూ జిల్లాలో 152 పరీక్షా కేంద్రాల్లో 28412 అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, పగడ్బందీగా పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ తిరుపతి కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి సారిగా రెగ్యులర్ పదవ తరగతి పరీక్షల నిర్వహణ జరుగుతోందని వీటిని పగడ్బందీగా ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. పదవ తరగతి పరీక్ష పత్రాలు ఎస్వీయూ క్యాంపస్ పాఠశాల, బాలాజీ నగర్ కాలనీ తిరుపతి లో స్ట్రాంగ్ రూమ్ నుండి సంబంధిత 40 పోలీస్ స్టేషన్లలో స్టోరింగ్ పాయింట్ల లో భద్ర పరచడమైనదని, ఇదే ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ లో స్పాట్ వ్యాలుయేషన్ ఉంటుందని తగినంత బందోబస్తు ఉండాలని సూచించారు. పరీక్షల నిర్వహణ సమయంలో పోలీస్ బందోబస్తు ప్రతి సెంటర్ నందు తగినంత ఏర్పాటు ఉండాలని, పరీక్ష పత్రాల ఎస్కార్ట్ ఏర్పాటు ఉండాలని అన్నారు. ఉప తహసీల్దార్లు, విద్యా శాఖ, పోలీస్ వారితో కూడిన 6 ఫ్లయింగ్ స్క్వాడ్ల ఏర్పాటు, సిట్టింగ్ స్క్వాడ్ ల ఏర్పాటు పర్యవేక్షణ పక్కాగా ఉండాలని తెలిపారు. ఏపీఎస్ఆర్టీసీ పదవ తరగతి హాల్ టికెట్ కలిగిన విద్యార్థులను ఉచితంగా పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా అనుమతించాలని, తగినన్ని బస్సుల ఏర్పాటు ఉండాలని ఆర్టీసి అధికారులకు సూచించారు. వైద్య శాఖ పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రాల ఏర్పాటు ఓ ఆర్ ఎస్ స్యాచెట్ లు తదితర మందులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్రాగునీటి వసతి శానిటేషన్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. పదవ తరగతికి సంబంధించి రెగ్యులర్ విద్యార్థులకు ఉదయం 9:30 గం. నుండి ప్రారంభం అయ్యి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. డి ఈ ఓ కార్యాలయంలో 24*7 కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు బ్లూ టూత్ పరికరాలు, సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ పబ్లిక్ ఎగ్జామ్స్ కూడా జరగనున్నాయని, అందులో ఎస్.ఎస్.సి 6 సెంటర్లలో 1266 మంది ఇంటర్మీడియట్ 11 సెంటర్లలో 2566 వెరసి మొత్తం 3832 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కులశేఖర్, జిల్లా విద్యా శాఖాధికారి వి. శేఖర్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆనంద రెడ్డి, ప్రజారోగ్య అధికారి హరికృష్ణ, జిల్లా రవాణా అధికారి సీతారామిరెడ్డి, ఎస్ ఈ ఏపీ ఎస్పిడిసియెల్ కృష్ణా రెడ్డి, ప్రజా రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మార్పును గమనించండి.. మనసారా తీర్పునివ్వండి

- వైయస్సార్ ఆసరా వారోత్సవాలలో ఎమ్మెల్యే అనంత పిలుపు
- చంద్రబాబు పాలనలో ఇన్ని పథకాలు వచ్చేవా?
- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు
- సచివాలయ వ్యవస్థతో ప్రజలే వద్దకే పరిపాలన
- ప్రతి మహిళా వ్యాపారవేత్తగా ఎదగాలి
- మూడున్నరేళ్లలో అనంత రూపురేఖలు మార్చాం
- మీ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే
- మహిళా పక్షపాతి జగన్ ప్రభుత్వం
- రూ.7.87 కోట్ల 'వైఎస్ఆర్ ఆసరా' మెగా చెక్కు పంపిణీ



అనంతపురం, మార్చి 29 : (మనం న్యూస్) చంద్రబాబు హయాంలో జరిగిన పరిపాలనకు, ఇప్పుడు జగన్మోహన్రెడ్డి కొనసాగుతున్న పాలనకు మధ్య మార్పును గమనించి తమను ఆదుకున్న ప్రభుత్వాన్ని మనసారా మరోసారి దీవించాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కోరారు. 2014 నుంచి 2019 వరకు సంక్షేమ పథకాలు అందాలంటే ఎలాంటి పరిస్థితి ఉండేదో గుర్తు చేసుకోవాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక గడిచిన మూడున్నరేళ్లలో అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమాన్ని చేరువ చేస్తున్నామని చెప్పారు. బుధవారం నగరంలోని గుత్తి రోడ్డులో ఉన్న విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్లో 'వైఎస్ఆర్ ఆసరా' వారోత్సవాలు నిర్వహించారు. 1020 మహిళా సంఘాలకు సంబంధించి రూ.7.87 కోట్ల మెగా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలకు గుర్తింపు, గౌరవం వచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. సమాజం బాగుపడాలంటే మహిళలు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళాభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఆడ పిల్లలను మగ పిల్లలతో సమానంగా చూడాలని సూచించారు. ప్రజలకు మంచి చేసే విషయంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్రెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తున్నారని చెప్పారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలోనే ఏకంటా రూ.2 లక్షల కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి వేశామన్నారు. ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశంతో అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతపురం నియోజకవర్గంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత కింద రూ.25 కోట్ల 60 లక్షలు అందిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ చేయూత కింద ఏటా రూ.18750 ఆర్థికసాయం చేస్తున్నామని తెలిపారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఫీజురీయింబర్స్మెంట్ పథకం వల్ల ఎంతో మంది ఇంజనీర్లు, డాక్టర్లుగా స్థిరపడ్డారని గుర్తు చేశారు. వైఎస్ఆర్ స్ఫూర్తితోనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. గతంలో మహిళా సంఘాలకు రూ.5 లక్షలు మాత్రమే రుణ సదుపాయం ఉండేదని, కానీ జగన్ సీఎం అయ్యాక రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించామని తెలిపారు. 2014లో చంద్రబాబు ఇచ్చిన హామీ వల్ల మహిళా సంఘాలు రుణాలు చెల్లించలేదని, ఫలితంగా సంఘాలు ఏ గ్రేడ్ నుంచి సీ గ్రేడ్కు చేరుకున్నాయన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో మహిళల రుణాలు మాఫీ చేస్తున్న ఘనత జగన్మోహన్రెడ్డిదని అన్నారు. ఇప్పటికే రూ.19 వేల కోట్లు అందించామని, వచ్చే ఏడాది నాల్గో విడత అందిస్తామన్నారు. సంక్షేమ పథకాలను క్యాలెండర్ ప్రకారం అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో ప్రభుత్వ పథకాలను టీడీపీ నాయకులు బినామీలుగా మారి కాజేశారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. సచివాలయ వ్యవస్థను తెచ్చి అర్హులకు నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. టీడీపీ హయాంలో 36 లక్షల మందికి మాత్రమే పింఛన్ అందుతుంటే ఇప్పుడు 46 లక్షల మందికి పైగా పింఛన్ను ప్రతి నెలా ఒకటో తేదీన అందిస్తున్నామన్నారు. ఏప్రిల్లో 3వ తేదీన పింఛన్ పంపిణీ ఉంటుందని చెప్పారు. ఈ మార్పులన్నింటినీ ప్రజలు గమనించాలని కోరారు. మహిళా సంఘాల బుక్కులు రాయడానికి గతంలో డబ్బులు వసూలు చేసేవాళ్లని, కానీ నేడు ప్రభుత్వమే రీసోర్స్పర్సన్లకు రూ.10 వేలు అందిస్తోందని చెప్పారు. అనంతపురం నగరంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. డ్రెయినేజీలు, రోడ్ల సమస్యలు ఎక్కడా లేకుండా చేస్తామన్నారు. మూడున్నరేళ్లలో అనంత రూపురేఖలు మార్చివేశామని చెప్పారు. మంచి చేస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాయన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలకు ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గతంలో పసుపు కుంకుమ పేరుతో మోసం చేసిన విధంగానే మరోసారి మోసగించేందుకు వస్తారని, వాళ్ల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కాకుండా కేవలం జగన్ను ఓడించాలన్న లక్ష్యంతోనే ప్రతిపక్షాలన్నీ ఒకటిగా అవుతున్నారని, ఆ పార్టీల నాయకులను ప్రశ్నించాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. నాలుగేళ్లుగా మీకు జరిగిన మంచిని గుర్తుపెట్టుకుని వచ్చే ఏడాదిలో జరిగే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధిచెప్పాలన్నారు. మీకోసం ఆలోచించే ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదేనని అన్నారు. అంతకుముందు నగర మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్లు చంద్రలేఖ, లీలావతి, సైఫుల్లాబేగ్ మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అనంతపురం నగరంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మెప్మా పీడీ విజయలక్ష్మి, నగర పాలక సంస్థ సెక్రటరీ సంగం శ్రీనివాసులు, కార్పొరేటర్లు లావణ్య, ముంతాజ్బేగం, మీనాక్షి, రామాంజినమ్మ, నరసింహులు, అబూసాలెహా, రామాంజనేయులు, కమల్భూషణ్, కో ఆప్షన్ సభ్యురాలు ఉమామహేశ్వరి, వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగర అధ్యక్షురాలు కృష్ణవేణి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి ముందు జగనన్న చిత్రపటానికి పాలాభిషేకం

మడకశిర,మార్చి 29,మనంన్యూస్:మడకశిర పట్టణంలోని వాల్మీకి సర్కిల్ లో నియోజకవర్గంలోని వాల్మీకి ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం వాల్మీకి సోదరులు వాల్మీకి విగ్రహంనకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా రాష్ట్ర బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా సంకల్ప యాత్రలో వాల్మీకిలకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామిని నిలబెట్టుకుని ఇటీవలే జరిగిన అసెంబ్లీ సమావేశంలో బోయ వాల్మీకిలను ఎస్టీ జాబితాలోకి చేర్చేందుకు బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదముద్ర వేయడంతో వాల్మీకిలు వైఎస్ఆర్ కుటుంబాన్ని ఎన్నటికీ మరచిపోలేమన్నారు. ఎప్పటి నుంచో వాల్మీకిలు ఎదురుచూస్తున్న కలను నేడు జగనన్న సాకారం చేశారన్నారు.ఈ నేపథ్యంలో మనమందరం జగనన్నకు అండంగా ఉండి మరొక్కసారి సిఎం గా అవకాశం కల్పించేందుకు పట్టుదుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కవిత సత్యనారాయణ రెడ్డి,అమరాపురం ఎంపీపీ ఈరన్న,కౌన్సిలర్లు సురంగాల కక్కమ్మయ్య,బలరాం,తదితర ప్రజాప్రతినిధులు,నాయకులు కల్లుమర్రి శ్రీరాములు,కొంకల్లు శివకుమార్,సురంగాల శ్రీనివాస్,ఈశ్వరప్ప,సతీష్ కుమార్,చంద్రశేఖర్,ఓబులేష్ తదితరులు,వాల్మీకి సోదరా సోదరి మణులు,యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- ఎన్టీఆర్కు నివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు

మడకశిర,మార్చి 29,మనంన్యూస్: మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జీ మద్దనకుంట ఈరన్న ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకకను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఈరన్న మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రమాణస్వీకారం చేసారన్నారు.ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించి అన్నదాతగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాల సాధనకోసం మనమందరం కలసికట్టుగా పాటుపడుదామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాలూకా రైతు సంఘం అధ్యక్షులు రాజగోపాల్, మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప,మాజీ సర్పంచ్ సన్నమారెగౌడ,తదితరులు సినియర్ నాయకులకు ఈరన్న శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సాధికారత కుంచిటి వక్కలిగా సాధికార కన్వీనర్ పాండురంగప్ప, హిందూపురం పార్లమెంట్ రైతు కార్యదర్శి ఉగ్రనరసింహప్ప,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,యువనాయకుడు టిడి పల్లి మంజునాథ్ గౌడ,నాయకులు క్రిష్టప్ప, ఈశ్వరప్ప,మల్లేష్, శివ, శీనప్ప, మంజునాథ్, రమేష్, అంజి నరేష్,చంద్రశేఖర్ రెడ్డీ, గోపాలరెడ్డి, చిరంజీవి, బాలు,తదితరులు పాల్గొన్నారు.

## కూడేరులో కన్నుల పండుగగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

కూడేరు మార్చి 29 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భవ దినోత్సవం మండల నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచడం జరిగినది,ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం, బడుగు బలహీనుల అభ్యుదయం కోసం ఆనాడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని రాజకీయం అంటే ఏమిటి, ఓటు విలువను సామాన్య ప్రజలకు తెలిసేలా చేసింది ఒక్క మహానుభావుడు ఆంధ్రుల ఆరాధ దైవమైన ఎన్టీఆర్ అని వారుఅన్నారు. నేటికీ ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఆయన దారిలోనే నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భర్త సన్న, మాజీ ఎంపిటీసీ విజయభాస్కర్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, జయప్రకాష్ గౌడ్,, మాజీ సర్పంచ్ అరవకూరు ప్రసాద్, పుట్టా నరేష్, శ్రీధర్ నాయుడు,, అంతే ఎర్రి స్వామి, కుమార్ గౌడ్, చింతల నాయుడు, బోయ నారాయణస్వామి, ఎద్దుల సుధాకర్ నాయుడు, గొల్ల వెంకటేష్, ముని, మలోబులు, అరవకూర్ శ్రీరాములు మాజీ సర్పంచ్ ఓబుళపతి, దానిమీక, నరేష్, సంగప్ప, రామాంజనేయులు వివిధ గ్రామాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది..

## జెడిఎస్ ప్రణాళికలే పార్టీ విజయానికి దోహదపడతాయి

బళ్ళారి, మార్చి 29, మనం ప్రతినిధి జెడిఎస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన పథకాలు పార్టీ ప్రణాళికలే తమకు విజయాన్ని చేకూర్చబడతాయని జెడిఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మీనళ్ళి,తాయన్న పేర్కొన్నారు. బుధవారం జెడిఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత విధానసభ ఎన్నికల్లో జెడిఎస్ పార్టీ తరపున బళ్లారి సిటీ స్థానానికి మున్నాభాయ్ ను పోటీకి దించుతున్నట్టు తెలిపారు. తమ రాష్ట్ర నాయకుడు మాజీ ముఖ్యమంత్రి హెచ్ డి కుమార్ స్వామి, త్వరలో అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారనిపేర్కొన్నారు.అలాగే జిల్లాలోని అన్ని ఎమ్మెల్యే స్థానాలకు, దీటైన అభ్యర్థులను రంగంలోకి దించుతామన్నారు. ఇప్పటికే జెడిఎస్ పార్టీ టికెట్ కోసం అన్ని నియోజకవర్గాల నుండి అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్టు. ఈనెల 30వ తేదీ గురువారం బెంగళూరులో జరిగే జెడిఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలలో, అభ్యర్థనను తమ నాయకుడు ప్రకటిస్తారని వివరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో జెడిఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, సోమలింగ నగౌడ , కపుగల్ రసూల్ సాబ్, యువ నాయకుడు విజయ్ కుమార్, అభ్యర్థి మున్నాభాయ్ లతో పలువురు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నార్పల మార్చి 29(మనం న్యూస్ ): నార్పల మండలం కేంద్రం లో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర కార్యదర్శి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు ముంటి మడుగు కేశవరెడ్డి సూచన మేరకు ఘనంగా నిర్వహించడం జరిగింది. పేద,బడుగు,బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగించి, పెత్తందార్ల వ్యవస్థ నిర్మూలించి,ఆంధ్రులు ఆత్మ గౌరవం ప్రపంచ నలుదిశలకు తెలియజేసిన విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు ని స్మరించుకుంటూ,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు,కార్యకర్తలకు, అభిమానులకు 41వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరపడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నారాలోకేష్

సోమందేపల్లి మార్చి 29 మనం న్యూస్ తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవంలో యువగలం పాదయాత్రలో భాగంగాబుధవారం నారా లోకేష్ .నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులకుసన్మాన కార్యక్రమం నిర్వహించారు నలగొండ్రాయినపల్లి విడిది ప్రాంతం నుంచి బయలుదేరిన నారా లోకేష్ పాదయాత్రను ఎస్సీ కాలనీవాసులతో పలకరించి పాదయాత్ర కొనసాగించారు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులుపాల్గొని ప్రజలు నిరాజనాలు పలికారు అనంతరం చేనేత మగ్గం దగ్గరకు వెళ్లి వాటిని పరిశీలించారు స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ దగ్గరకు రాగానే ముస్లిం మైనార్టీ సోదరులను మహిళలను చేనేత కార్మికులను కలిశారు స్థానిక వైయస్సార్ సర్కిల్లో లోకేష్కు స్థానిక నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు అదేవిధంగా మునిమడుగు వెంకట రాముడు ఇంటిదగ్గర వారి బంధువుల సమక్షంలోభారీ గజమాలతో



సత్కరించారు అనంతరం లోకేష్ పాదయాత్ర పెనుగొండకు తరలి వెళ్ళింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ . అంబికా లక్ష్మీనారాయణ మండల కన్వీనర్ సిద్ద లింగప్ప భాను కీర్తి నీరుగంటి చంద్ర ఎక్స్ ఎంపిటిసి కిష్టప్ప సూరి బోర్ గోపాల్ టిడిపి కార్యకర్తలు నందమూరి బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఘనంగా టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చిలమత్తూరు మార్చి 29 మనం న్యూస్ చిలమత్తూరు మండల కేంద్రం లో మాజీ సీఎం నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ 41 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కన్వీనర్ రంగ రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కన్వీనర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రజలకు అనేక సంక్షేమ పార్టీ పథకాలు, సంస్కరణలో తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని పార్టీ 41 సంవత్సరాల సేవలను గుర్తు చేసుకున్నారు టిడిపి స్థాపించిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించరు అదేవిదంగా కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ సంబరాలు ఘనంగా నిర్వహించరు ..ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ఆంజనప్ప, బిసి సెల్ అధ్యక్షులు బాలాజీ, బేకరీ గంగాధర్, మండలం వైస్ ప్రెసిడెంట్ రామప్ప,శ్రీదేవి,లక్ష్మీదేవి,మైనార్టీ సెల్ ఖలీం, సజ్జప్ప, మాజీ సర్పంచ్ వేమన్నరాయణ, అశ్వర్థప్ప, నారాయణప్ప, వీరాపురం గంగప్ప,చ ఓబుళప్ప,టేకులోడు సర్పంచ్ బయపరెడ్డి, సామలపల్లి ఆంజనేయులు, ఆదినారాయణప్ప,భాస్కర్, రాజశేఖర్, తెలుగు యువత మల్లి, విజయ్, కార్యదర్శి శ్రీనివాస్, ఐటీడీపి నాగరాజు, రఫీక్, రామాంజి,నరసప్ప, మూర్తి, నరేష్, కదిరప్ప, ఈశ్వర్, మంజు, వేణు, నాగేంద్ర,చాంద బాషా , గంగాధర్, ముద్దన్న, కోడూరు నంజుండ, వెంకటేష్, వెంకటసుభయ్య, లింగప్ప, తదితరులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హుండీ ధ్వంసం.. నగదు చోరీ

మదనపల్లె, మార్చి 29, మనం న్యూస్ క్రైమ్: మదనపల్లె మండలం సీటీఎంలో ఉన్న శ్రీనలవీరగంగాభవానీ అమ్మవారి ఆలయంలో గుర్తు తెలియని దుండగులు హుండీ ధ్వంసం చేసి, అందులో ఉన్న నగదు చోరీ చేశారు. ఈ సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది. కాగా అలయం తలుపులు తెరిచి ఉంచి, హుండీ ధ్వంసం చేసి ఉండడాన్ని స్థానికులు గుర్తించి ఆలయకమిటీ సభ్యులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో సభ్యులు వెంటనే తాలూకా పోలీసులకు సమాచారం అందించారు. సీఐ సత్యనారాయణ సిబ్బందితో కలసి ఆలయానికి చేరుకుని హుండీని పరిశీలించి ఘటనపై ఆరా తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డాని కమిటీ సభ్యులు చెప్పారు. అయితే కొందరు వ్యక్తులు రాత్రింబవళ్లు ఆలయం చుట్టూ తిరుగుతూ ఇక్కడే మద్యం సేవిస్తుంటారని స్థానికులు పోలీసులకు చెప్పారు. సీటీఎంలో జోరుగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. గత నెలలో అమ్మవారి జాతర జరిగిందని అప్పటి నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయం చుట్టూ తిరుగుతున్నారని వివరించారు. కాగా హుండీలో భారీగా నగదు, కానుకలు ఉన్నట్లు చెప్పారు.

## కాంస్య పథకం సాధించిన ఏపిహాకీ జట్టులో ధర్మవరం క్రీడాకారులు

ధర్మవరం. మార్చి 29 మనం న్యూస్ హాకీ ఇండియా ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని రామనాథపురంలో ఈనెల 19 నుండి 26 వ తేదీ వరకు జరిగిన మొదటి జాతీయ మెన్ అండ్ ఉమెన్ సౌత్ జోన్ హాకీ పోటీలలో ఆంధ్రప్రదేశ్ మహిళల జట్టు కాంస్య పతకం సాదించింది. ఈ జట్టులో సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం చిగిచెర్లకు చెందిన పావని, ధర్మవరంకు చెందిన అఖిలలు ఉన్నారు. తెలంగాణా పై జరిగిన లీగ్ మ్యాచ్ లో పావని బెస్ట్ ప్లేయర్ అవార్డును కూడా అందుకున్నారు.ఈ క్రీడాకారిణిలను, ఆంధ్రప్రదేశ్ హాకీ అసోషియేషన్ ఉపాధ్యక్షులు,సత్యసాయి జిల్లా సెక్రటరీ బి.సూర్యప్రకాష్ , సత్యసాయి జిల్లా హాకీ అసోషియేషన్ అధ్యక్షులు బీ.వీ. శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు బండి వేణుగోపాల్, పల్లెం వేణుగోపాల్, సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హస్సేన్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.



## శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం

### సీఎం కేసీఆర్ శ్రీరామనవమి శుభాకాంక్షలు



హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): రాష్ట్ర, దేశ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. సీతారామచంద్రమూర్తులను తమ ఆరాధ్య దైవాలుగా, ఇలవేల్పుగా హిందువులు కొలుచుకుంటారని తెలిపారు. శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శం, స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఆదర్శవంతమైన జీవనాన్ని కొనసాగించేందుకు శ్రీరామ నవమి ఒక ప్రత్యేక సందర్భం అని తెలిపారు. భద్రాచలం శ్రీ సీతారాముల వారి కళ్యాణ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వంఅధికారికంగా, వైభవోపేతంగా నిర్వహిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు యావత్ భారతదేశం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు.

## ప్రతి భక్తుడూ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు




భద్రాచలం, మార్చి 29 (మనం న్యూస్) : భద్రాద్రి రామయ్య కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల చర్యలూ చేపట్టారు. స్వామి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తుడూ వేడుకలు వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రతి సెక్టార్‌లో ఎల్ఈడీలు ఏర్పాటు చేశారు. భక్తులకు మంచినీరు, మజ్జిగ, బిస్కెట్స్ ఉచిత పంపిణీ చేయనున్నారు. సేవలు పర్యవేక్షణకు ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను కేటాయించారు. వైద్య సేవల నిర్వహణకు అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యవసర కేంద్రాల్లో మందులు, ఓఆర్ఎస్ పాకెట్లు, అంబులెన్స్‌లు, సీపీఆర్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. భక్తులకు సమాచారం అందించుటకు ప్రధాన కూడళ్లలో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రతి సమాచార కేంద్రంలో స్వామి వారి సేవలు, బస్సులు, రైళ్లు, అత్యవర వైద్య కేంద్రాలు, తలంబ్రాలు, ప్రసాదాల కౌంటర్ల వివరాలు తెలియజేయనున్నారు. వీటితో పాటు మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు జరిగేలా చర్యలు తీసున్నారు. ఏదేని అత్యవసర సేవలకు భద్రాచలం ఆర్డిఓ కార్యాలయంలో 08743-232444 కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు.

## కేటీఆర్ పరువు రూ.100 కోట్లా..?

**-అయితే యువత భవిష్యత్తుకు మూల్యమెంత?**
**-నోటీసులను చట్టపరంగానే ఎదుర్కొంటా..**
**-సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి**
**-నష్టపోయిన నిరుద్యోగులకు రూ.లక్ష చొప్పున చెల్లించాలి**
**-బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**




హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంలో తనపై నిరాధార, అసత్య ఆరోపణలు చేశారని మంత్రి కేటీఆర్ పంపిన లీగల్ నోటీసుపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ స్పందించారు. నోటీసులను తాను చట్టపరంగానే ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ''కేటీఆర్ రూ.100 కోట్లకు నాపై పరువు నష్టం దావా వేస్తానని లీగల్ నోటీసు పంపారు. మంత్రి కేటీఆర్ పరువు రూ.100 కోట్లా? మరి యువత భవిష్యత్తుకు మూల్యమెంత? పేపర్ లీకేజీలో నా కుట్ర ఉందని కేటీఆర్ ఆరోపించారు. అలాగైతే కేటీఆర్‌పై నేను ఎన్ని కోట్లకు దావా వేయాలి? పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. నష్టపోయిన నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాల్సిందే. కేటీఆర్‌ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసేదాకా పోరాడతాం'' అని బండి సంజయ్ ప్రకటనలో పేర్కొన్నారు.

**గడీల పాలనతో బీసీలపై ఉక్కుపాదం మోపారు: బూర నర్సయ్య గౌడ్**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పల్లె పల్లెకు ఓబీసీ.. ఇంటింటికీ బీజేపీ కరపత్రాలను పార్టీ నేతలు బూర నర్సయ్యగౌడ్, ఆలె భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ.. దేశంలో 50 నుంచి 55శాతం జనాభా ఉన్న బీసీలపై కాంగ్రెస్ నుంచి మొదలుకుని కేసీఆర్కు వరకు అందరూ వివక్ష చూపారని ఆరోపించారు. తెలంగాణ వచ్చాక గడీల పాలనతో బీసీలపై ఉక్కుపాదం మోపారని విమర్శించారు. మోదీ ప్రధానమంత్రి అయ్యాక.. కేబినెట్లో 27శాతం బీసీ మంత్రులు ఉన్నారని వివరించారు. ప్రగతి భవన్‌లో ఒక్క బీసీ అధికారి కూడా లేరని ఆరోపించారు.

## నేడు రామనవమి శోభాయాత్ర..

### పటిష్ఠ భద్రతతో ఏర్పాట్లు పూర్తి



హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని శోభాయాత్ర చేపట్టనున్నారు. రామనవమి శోభాయాత్రకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళ్‌హాట్‌కు సమీపంలోని సీతారాంబాగ్ ఆలకు నుంచి ఉదయం 9 గంటలకు శోభాయాత్ర ప్రారంభం కానుంది. ఈ యాత్ర రాత్రి 7 గంటలకు కోఠిలోని హనుమాన్ వ్యాయామశాలకు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో యాత్ర కొనసాగే మార్గంలో ఉన్న మసీదులు, దర్గాలను బట్టలతో మూసేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**శోభాయాత్ర కొనసాగే మార్గం..**

బోయిగూడ కమాన్, మంగళ్‌హాట్ పోలీసు స్టేషన్ రోడ్, జాలి హనుమాన్, ధూల్‌పేట, పురానాపూల్ రోడ్, గాంధీ విగ్రహం, జుమ్మెరాత్ బజార్, బేగంబజార్ ఛత్రీ, సిద్ధంబర్ బజార్, శంకర్ షేర్ హోటల్, గౌలిగూడ చమాన్, పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ మీదుగా హనుమాన్ వ్యాయామశాలకు శోభాయాత్ర చేరుకోనుంది. శోభాయాత్ర మార్గంలో పోలీసులు సీసీటీవీ కెమెరాలను అమర్చారు. పోలీసులను కూడా భారీగా మోహరించనున్నారు.

# ఏప్రిల్ 3 నుంచి టెన్త్ ఎగ్జామ్స్..

**-హాల్ టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ**
**-విద్యార్థులందరూ పరీక్షకు ప్రశాంతమైన వాతావరణంలో హాజరుకండి**
**-విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 3వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతాయని, 9:35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను అనుమతిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పది పరీక్షల హాల్ టికెట్లను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపించామని, వెబ్‌సైట్ నుంచి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చని సూచించారు. ఏప్రిల్ 3 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పరీక్షలపై జిల్లా కలెక్టర్లతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పది పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు లోను కాకుండా సంసిద్ధం కావాలని సూచించారు. పరీక్షలపై విద్యార్థులకు ఉన్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసి, వారిలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత ఆయా యాజమాన్యాలతో పాటు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఉందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు హాజరవుతున్న పది పరీక్షలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు..**

రాష్ట్ర వ్యాప్తంగా 4,94,620 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, 2,652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. పరీక్షల నిర్వహణలో జిల్లా కలెక్టర్ల పాత్ర కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున, పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక జాగ్రత్తలతో పాటు విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు, తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచాలని కోరారు. విద్యార్థులకు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేందుకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు వాటిని మానిటరింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

విడివిడిగా భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం పేపర్లు

హాల్‌టికెట్లను సంబంధిత పాఠశాలలకు ఇప్పటికే పంపటం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులే స్వయంగా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పరీక్షా పేపర్లను 11 నుంచి 6 పేపర్లకు కుదించడం జరిగిందని, సైన్స్ పరీక్షా రోజున భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రంకు సంబంధించి ప్రశ్నా పత్రాలను, జవాబు పత్రాలను విడివిడిగా అందించడం జరుగుతుందని తెలిపారు.

# సగం దేశానికి అన్నం పెడుతున్నాం

**-చేసింది ముమ్మాటికీ చెప్పుకోవాలి**
**-వారు సమాధులు తవ్వమంటే మనం గట్టి పునాదులు వేస్తున్నాం**
**-చిన్నచిన్న విషయాలు కూర్చొని సరిచేసుకుందాం**
**-దేశం కోసం మున్ముందుకు**
**-ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం**
**-రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**





సిద్దిపేట/నంగునూరు, మార్చి 29, మనం న్యూస్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రం వస్తే ఏం చేయొచ్చో రాష్ట్రం సాధించాక అధికారంలోకి వస్తే ఏం చేస్తామో ముమ్మాటికీ చేసి చూపిన ఘనత కేసీఆర్ సర్కార్‌దని, చేసిన పని కూడా మనం చెప్పుకోలేకపోతున్నామని, ఇకపై ప్రతి చోట చేసిన పనులు చెబుదాం, మరో మారు కేసీఆర్‌కు బాసటగా నిలుద్దామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఏమీ చేయనోళ్లే అది చేశాం, ఇది చేశామని ఫోజులు కొడుతుంటే చెప్పుకుంటూ పోతే ఒకరోజైనా సరిపోని సంక్షేమ పథకాలను అమలు చేసిన మనమెందుక చెప్పుకోవద్దని, ఇకపై ఇదే పనిలో ఉండాలని సూచించారు. తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చాక పరిస్థితులు ఎలా ఉన్నాయో కళ్ల ముందు కనిపిస్తున్నాయని, ఇదంతా పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు, ఉద్యమకారుల ఘనతేనన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా బుధవారంనాడు నంగునూరు మండల కేంద్రం నల్లపోచమ్మ దేవాలయం పక్కన ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హరీష్‌రావు జెడ్పి ఛైర్‌పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవం కోసం చేసిన పోరాటంలో కేసీఆర్ గులాబీ జెండా ఎత్తింది నంగునూరు మండలం కోనాయిపల్లిలోనే అన్నారు. కోనాయిపల్లి వెంకటేశ్వరుడి ఆశీస్సులు, నంగునూరు ప్రజల ప్రేమ కేసీఆర్‌ను దీవిస్తే నేడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపడుతూ తెలంగాణ పేరును, అందులోనూ సిద్దిపేటను ఆకాశమంత ఎత్తులో నిలిపారన్నారు. ఎన్నికల కోసమో, అధికారం కోసమో అబద్ధాలు చెప్పాల్సిన అవసరం లేదని, ఎన్నికల ముందు ఎవరొస్తారో, ఎప్పటికీ మీ వెంట ఎవరుంటారో మీ అందరికీ తెలుసన్నారు. గత ఎన్నికల ముందు ఆయా పార్టీల నుండి పోటీ చేసేందుకు వచ్చి మాయమాటలు చెప్పి మళ్లీ ఇప్పటి వరకు కనీసం ఒక్కసారైనా కనిపించారా ఆలోచించాలన్నారు. పండగైనా మేమున్నాం, ఆపతైనా మేమున్నాం, కష్టంలో ఉన్నాం, సుఖంలో ఉన్నాం, అభివృద్ధిలో ఉన్నాం.. అన్నిటికీ అండగా ఉన్నాం.. రాబోయే రోజుల్లో ఉంటామని కూడా స్పష్టం చేశారు. ఒకనాడు ఎక్కడ చూసినా లో ఓల్టేజి కరెంటు, కాలిపోయిన మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవని, నేడు నాణ్యమైన, నిరంతర ఉచిత విద్యుత్ సాధ్యమైందంటే అది కేసీఆర్ సంకల్పానికి నిదర్శనమన్నారు. మీటర్లకు మోటర్లు పెడితే రూ.30 వేల కోట్లు ఇస్తామని కేంద్రం ఆశపెట్టినా అవసరమైతే ఓ పది తక్కువ చేసుకుంటాం, రైతులను మాత్రం ఇబ్బంది పెట్టమన్న నిజమైన రైతు పక్షపాతి కేసీఆర్ కాదా ... ఆలోచించాలన్నారు. ఒకనాడు మంచినీళ్ల కోసం విలవిలలాడిన నంగునూరు నేడు గోదావరి నీళ్లతో చెక్‌డ్యామ్‌లన్నీ మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నాయని, నాడు పొట్టకూటి కోసం బొంబాయి, గల్ఫ్ దేశాలకు ఇక్కడోళ్లు వెళ్తే నేడు నాట్లు వేసేందుకు ఇతర రాష్ట్రాల నుండి, పండిన ధాన్యాన్ని ఎత్తేందుకు బీహార్ నుండి కూలీలు వస్తున్న విషయం వాస్తవం కాదా అన్నారు. బిఆర్ఎస్ అంటే బీదల , రైతు, సామాన్య మధ్య తరగతి ప్రజల పార్టీ అన్నారు. రూ.300 కోట్లతో స్థానికంగా పామాయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకోవడంతోపాటు పామాయిల్ సాగును ప్రోత్సహిస్తున్నామని, రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో రైతులంతా ఆర్థికంగా బలోపేతం కానున్నారన్నారు. ఊహకందని పంట పండుతున్నా కేంద్రం కొనమని కొర్రీలు పెడుతున్నా రైతు పక్షపాతి కేసీఆర్ సారథ్యంలో ఊరూరు కాంటా పెడుతూ రైతుల తంటాలను తీర్చింది నిజం కాదా.. ఆలోచించాలన్నారు. బీజేపి చేసేదేమీ లేదని, మతాల మధ్య చిచ్చు పెట్టడం, కులాలను రెచ్చగొట్టడం మాత్రమే చేస్తుందన్నారు. బీజేపోళ్లు మాటమాట్లాడితే సమాధులు తవ్వుమని రెచ్చగొడుతున్నారని, కానీ కేసీఆర్ మాత్రం తెలంగాణను జాతీయ స్థాయిలో ముందుంచేందుకు బలమైన పునాదులు వేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంపద పెంచుకునే మార్గాలను ఒడిసిపడుతూ పేదలకు పంచుతుంటే బీజేపి మాత్రం గరీబోళ్ల దగ్గర పన్నులు గుంజుతూ ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందన్నారు. యాసంగిలో 56 లక్షల ఎకరాల వరిధాన్యం సాగవుతోందని, సగం దేశానికి అన్నం పెడుతున్న అన్నపూర్ణగా తెలంగాణ మారిందన్నారు. కుటుంబమన్నాక చిన్నచిన్న పొరపాట్లు, మనస్పర్ధలు, పట్టువిడుపులు ఉంటాయని, వీటిని కుటుంబం మధ్యలోనే కూర్చొని మాట్లాడుకొని కేసీఆర్‌కు మరింత బలాన్నివ్వాల్సిన అవసరం ఉందన్నారు. దేవుడి ఆశీర్వాదం, మీఅందరి సహకారంతో పట్టుబట్టి తెలంగాణ సాధించిన బిడ్డ కేసీఆర్ నేడు జాతీయ అవనికపై సరికొత్త అధ్యాయాన్ని సృష్టించేందుకు బయల్దేరుతు న్నాడని, నాడు తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఏ భాగస్వా మ్యమైతే అయిందో, నేడు దేశ భవిష్యత్తును ప్రభావితం చేసే పోరాటంలో కేసీఆర్‌కు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు ప్రభుత్వాలు చెరువులను పట్టించుకోక ఎవుసాన్ని ఎక్కిరించిందని, కానీ తెలంగాణ వచ్చాక మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పూడికలు తీసి కాళేశ్వరంపేరుతో ప్రాజెక్టులను నిర్మించి గోదావరి జలాలతో ప్రతి గుంటను సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక నాడు నీళ్ల మంత్రిగా పని చేసిన హరీష్‌రావు నడిచొస్తుంటే నదీ ప్రవాహం వస్తున్నట్టుండేదని, నేడు అందరి ఆరోగ్యాన్ని బాగు చేసే వైద్యుడిగా కనిపిస్తున్నాడని, హరీష్ మెడలోని కండువా కూడా స్టెతస్కోప్‌లా కనిపిస్తుందన్నారు. మండల పార్టీ అధ్యక్షులులింగంగౌడ్ అధ్యక్షతన జరిగిన ఎంపిపి జాప అరుణ దేవి, జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఆయిల్ పామ్ రాష్ట్ర రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సీనియర్ నాయ కులు వేముల వెంకట్‌రెడ్డి, గువ్వల మల్ల య్య, సంగు పురేందర్, ఖాత రాంచంద్రారెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గంగమ్మకు జల హారతి**

కాళేశ్వరం జలాలతో నంగునూరు మండలం ఖాత గ్రామ పెద్దవాగు జలకళను సంతరించుకోవడంతో బుధవారంనాడు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు గంగమ్మకు జలహారతి పట్టారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ ఒకనాడు మంచినీళ్లకే గోసపడ్డ నంగునూరు నేడు మండుటెండల్లో, అదీ పెద్దవాగు పరవళ్లు తొక్కుతుండడం సంతోషంగా ఉందని, ఇదంతా కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ద్వారానే సాధ్యమైందన్నారు.

# చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

**-కార్యకర్తల కష్టమే 41 ఏళ్ళ ప్రస్థానం**
**-సంక్షేమానికి నాంది పలికింది మన పార్టీనే**
**-సంస్కరణకు మారు పేరు ఎన్టీఆర్**
**-టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**
**-ఎన్టీఆర్‌కు మరణం లేదు..**
**-నిత్యం వెలిగే మహోన్నత దీపం**
**-ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ**



హైదరాబాద్, మార్చి 29 (మనం న్యూస్): సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని చంద్రబాబు నాయుడు అన్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటు చేసిన టీడీపీ 41వ ఆవిర్భావ సభకు పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. అనంతరం భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులనుద్దేశించి చంద్రబాబు మాట్లాడారు. ''41 సంవత్సరాల క్రితం చరిత్రను తిరగరాసిన రోజు మార్చి 29. అధికారం కావాలని ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాలేదు. తెలుగు ప్రజల రుణం తీర్చుకోవాలని పార్టీ పెట్టారు. తెలుగుజాతి కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశమని చెప్పారు. తెలుగు జాతి వసుదైక కుటుంబంగా ఉండటం మనందరి అదృష్టం. మానవత్వమే తన సిద్ధాంతమని ఆనాడు ఎన్టీఆర్ చాటి చెప్పారు. ఎన్టీఆర్ తెచ్చిన పాలనా సంస్కరణలు చరిత్రలో ఎక్కడా లేవు. సంక్షేమానికి నాంది పలికిన పార్టీ తెలుగుదేశం. సంస్కరణలకు మారు పేరు ఎన్టీఆర్. చరిత్ర ఉన్నంత వరకు తెలుగుదేశంపార్టీ ఉంటుంది. తెదేపాకు ముందు.. తర్వాత అని తెలుగుజాతి గురించి మాట్లాడే పరిస్థితి'' అని చంద్రబాబు వివరించారు.

**తెలుగు జాతికి పండుగ రోజు: అచ్చెన్నాయుడు**

''యావత్ తెలుగు జాతికి ఇవాళ పండుగ రోజు. ఆదిలాబాద్ నుంచి శ్రీకాకుళం వరకు టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగింది. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తర్వాత తెలుగు జాతి చరిత్ర మారింది. పసుపు జెండా అంటే ఆత్మగౌరవమని గుర్తించాలి. ఎన్టీఆర్ వచ్చాక తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగు వచ్చింది. హైదరాబాద్ సిటీ విదేశాలతో పోటీ పడటానికి కారణం చంద్రబాబు. ఏపీకి ఒక మూర్ఖుడు ముఖ్యమంత్రిగా ఉండటం ఆంధ్రుల దురదృష్టకరం. చంద్రబాబును మళ్లీ సీఎం చేయడానికి ఏపీలో ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో జగన్ పిచ్చెక్కి మాట్లాడుతున్నారు. రాష్ట్రం విడిపోయినా తెలుగువారు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు అభిమతం'' అని అచ్చెన్నాయుడు అన్నారు. టీడీపీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, టీడీపీ అండమాన్ అధ్యక్షుడు మాణిక్‌రావు యాదవ్, నందమూరి బాలకృష్ణ, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలు హాజరయ్యారు.

**ఎన్టీఆర్‌కు మరణం లేదు: బాలకృష్ణ**

నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి ఒక రాజకీయ విప్లవం తెచ్చారని.. అందరిలోనూ చైతన్యం తీసుకువచ్చారని హిందూపురం ఎమ్మెల్యే, నటుడు బాలకృష్ణ అన్నారు. ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సాహసోపేతమైన పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ''పేదల ఆకలి తెలిసిన వ్యక్తి ఎన్టీఆర్. ప్రతి తెలుగు బిడ్డ సగర్వంగా తలఎత్తుకునేలా చేశారు. ప్రజల భవితకు భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ నవజాతికి మార్గదర్శకం.. యువతకు ఆదర్శం. ఎన్టీఆర్కు మరణం లేదు.. నిత్యం వెలిగే మహోన్నత దీపం'' అని అన్నారు.

**ఎన్టీఆర్ వర్సిటీ పేరును మార్చడం దౌర్భాగ్యం..**

ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్ల పథకం ఎన్టీఆర్ తీసుకువచ్చారని బాలకృష్ణ గుర్తుచేశారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు చేసి సామాజిక సంస్కరణలు తెచ్చారన్నారు. ప్రజల వద్దకే పరిపాలనను తీసుకొచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మహిళలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారని చెప్పారు. సహకార వ్యవస్థలో సింగల్ విండో విధానం తెచ్చిన నేత ఎన్టీఆర్ అని అన్నారు. గురుకుల విద్యా బోధన, సంక్షేమ హాస్టళ్లు తీసుకువచ్చారని ఆనాటి విషయాలను ప్రజలతో పంచుకున్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి గుర్తుగా పెట్టిన ఎన్టీఆర్ వర్సిటీ పేరును వైకాపా ప్రభుత్వం మార్చడం దౌర్భాగ్యమని మండిపడ్డారు.

## అర్జున్ టెండూల్కర్‌తో అరంగేట్రంపై రోహిత్ శర్మ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: అర్జున్ టెండూల్కర్ గత రెండు సంవత్సరాలుగా ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీలో భాగంగా ఉన్నాడు.. కానీ అతను ఇండియన్ ప్రీమియర్ లీగ్లో ఇంకా తన అరంగేట్రం చేయలేదు. 2021లో, అతను గాయంతో బాధపడ్డాడు. అయితే 2022లో, ముంబయి ఇండియన్స్ జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో ఉన్నప్పటికీ అతనికి అవకాశం ఇవ్వలేదు. దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అయిన అర్జున్, ఐపీఎల్ 2023కి ముందు జట్టుతో ప్రాక్టీస్ చేస్తున్నాడు.దీంతో అర్జున్ టెండూల్కర్ అరంగేట్రం గురించి ముంబయి ఇండియన్స్ కెప్టెన్ (టీమిండియా) రోహిత్ శర్మను మీడియా ప్రశ్నించింది. దీంతో యువ క్రికెటర్ను నిరాశపరచని విధంగా కెప్టెన్ రోహిత్ శర్మ సమాధానం ఇచ్చారు. అర్జున్ తన బౌలింగ్‌తో చాలా మందిని ఆకట్టుకుంటున్నాడు.. అతను సిద్ధంగా ఉంటే ఖచ్చితంగా ఎంపిక కోసం పరిశీలిస్తానని విలేకరులతో రోహిత్ శర్మ అన్నారు. అర్జున్ టెండూల్కర్ ఇప్పుడే గాయం నుంచి బయటకి వస్తున్నాడు.. అతను గత 6 నెలలుగా బౌలింగ్ పరంగా చాలా మంచి ప్రతిభ చూపిస్తున్నాడు.. కాబట్టి అతని ఎంపిక విషయాని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తామని ముంబయి ఇండియన్స్ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ తెలిపాడు.ఈసారి ఐపీఎల్‌లో తప్పకుండా అర్జున్ టెండూల్కర్‌కు అవకాశం కల్పిస్తామని ముంబయి ఇండియన్స్ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ తెలిపాడు. ఈ లీగ్ లో అతన్ని మేము అందుబాటులో ఉంచుకోగలిగితే, అది మాకు చాలా మంచిది అని బౌచర్ చెప్పాడు. టోర్నమెంట్ సమయంలో రోహిత్ శర్మకు కు కొన్నిరోజుల పాటు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉందని బౌచర్ తెలిపాడు. ఎందుకంటే చాలా ఏళ్ల తరువాత భారత వన్డే ప్రపంచ కప్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. దీంతో రోహిత్కు విశ్రాంతి ఇస్తున్నామని పేర్కొన్నాడు. త్వరలోనే జట్టుతో కలుస్తాడు.. రోహిత్ శర్మ విశ్రాంతి తీసుకోవడానికి ఇష్టపడడు, కానీ మేము పరిస్థితి ఎలా ఉన్నా దానికి అనుగుణంగా ఉంటాము అని బౌచర్ మీడియాతో అన్నారు.

# వీరే డేంజరస్ బ్యాటర్లు..

### సచిన్‌కు రెండో ర్యాంక్.. అతడిదే తొలి స్థానం

### పాక్ మాజీ ఆల్‌రౌండర్ అబ్దుల్ రజాక్



న్యూఢిల్లీ: దాయాదుల పోరంటే.. భారత బ్యాటర్లకు పాకిస్థాన్ బౌలర్లకు మధ్య జరిగే రసవత్తరమైన సంగ్రామం. సచిన్, సెహ్వాగ్, గంగూలీ, ద్రవిడ్.. వంటి దిగ్గజాలను వసీం అక్రమ్, వకార్ యూనిస్, అక్తర్, అబ్దుల్ రజాక్, సక్లయిన్ ముస్తాక్, షాహిద్ అఫ్రిది తమ బౌలింగ్‌తో అడ్డుకొనేందుకు ప్రయత్నించారు. ఐసీసీ టోర్నమెంట్లలో పాక్‌పై భారత్ ఆధిపత్యం ప్రదర్శించగా.. ద్వైపాక్షిక సిరీసుల్లో మాత్రం దాయాది దేశానిదే ఆధిక్యం. ప్రపంచ స్థాయి బౌలర్లను వణికించిన భారత బ్యాటర్ ఎవరంటే మాత్రం ఠక్కున సచిన్ పేరును చెబుతారు. కానీ, పాకిస్థాన్ మాజీ ఆల్రౌండర్ అబ్దుల్ రజాక్ మాత్రం సచిన్‌కు రెండో స్థానం కేటాయించాడు. మరి, పాక్ బౌలర్లకు డేంజరస్ బ్యాటర్‌గా మారిన ఆటగాడు మాత్రం వీరేంద్ర సెహ్వాగ్ అట. తాను ఆడిన సమయంలో మిడిలార్డర్‌లో యువరాజ్ సింగ్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడని రజాక్ పేర్కొన్నాడు. ''పాకిస్థాన్ జట్టుకు వీరేంద్ర సెహ్వాగ్ అత్యంత ప్రమాదకారి. అతడి తర్వాత సచిన్ టెండూల్కర్. వీరిద్దరిని ఔట్ చేయడం కోసం పాక్ బౌలర్లు ప్రత్యేకంగా ప్రణాళికలను సిద్ధం చేసుకొనేవారు. వీరద్దరిని త్వరగా ఔట్ చేస్తే మ్యాచ్‌ను మేం గెలిచినట్లే. ఇక బౌలింగ్‌లో జహీర్ ఖాన్, ఇర్ఫాన్ పఠాన్, హర్భజన్ సింగ్‌ను ఎదుర్కోవడంలో మా బ్యాటర్లు పక్కా ప్లాన్‌తో బరిలోకి దిగేవారు. అయితే, భారత మిడిలార్డర్లో యువరాజ్ సింగ్ డేంజరస్. సచిన్ – సెహ్వాగ్ జోడీ తర్వాత యువీ కీలకం. వీరిని ఔట్ చేసిన రోజు.. ఇవాళ కీలక వికెట్లు తీశాం అని అనుకొనేవాళ్లం. వారిని త్వరగా పెవిలియన్‌కు చేర్చడానికి పాక్ మేనేజ్మెంట్ సీరియస్‌గా దృష్టిపెట్టేది. ఎలా బౌలింగ్ చేయాలి.. ఫీల్డింగ్‌ను ఏ విధంగా సెట్ చేయాలి..? అనే అంశాలపై ప్రణాళికలను సిద్ధం చేసుకొని బరిలోకి దిగేవాళ్లం. ఇలాగే జహీర్, భజ్జీ, ఇర్ఫాన్ను ఎదుర్కోవడానికి మా బ్యాటర్లు సమయాత్తమయ్యేవారు'' అని రజాక్ తెలిపాడు. అబ్దుల్ రజాక్ పాక్ తరఫున 46 టెస్టులు, 286 వన్డేలు, 32 టీ20 మ్యాచ్లు ఆడాడు. వన్డేల్లో 5వేలకుపైగా పరుగులు.. 250కిపైగా వికెట్లు తీశాడు.

## ఐపీఎల్‌లో ఈ రికార్డులు ఎంఎస్ ధోనికే సొంతం..



న్యూఢిల్లీ: మరో 48 గంటల్లో అహ్మదాబాద్ వేదికగా జరగబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్–16వ సీజన్‌కు సర్వం సిద్ధమైంది. ఈ సీజన్ భారత క్రికెట్ దిగ్గజం, సీఎస్‌కే కెప్టెన్ ఎంఎస్ ధోనికి చివరి సీజన్ అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. అయితే భారత్‌కు మూడు ఐసీసీ ట్రోఫీలు అందించిన ధోని.. ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్‌ను నాలుగు సార్లు టైటిల్ విజేత నిలిపాడు. ఐపీఎల్‌లో ధోని లెక్కకు మించి రికార్డులు ఉన్నాయి.చెన్నై సూపర్ కింగ్స్‌కు ఉన్న కోచింగ్ సిబ్బందితో ఆడి, వారికి కెప్టెన్ గా వ్యవహరించి ఆ తర్వాత కూడా వాళ్లతో ఆడుతున్న ఒకే ఒక్క ఆటగాడు ఎంఎస్ ధోనీ. ప్రస్తుతం చెన్నై కోచింగ్ స్టాప్ స్టీఫెన్ ఫ్లెమింగ్, మైఖేల్ హస్సీ, లక్ష్మీపతి బాలాజీలు ఒకప్పుడు ధోనీ సారథ్యంలో ఆడినవారే. ధోని అంటేనే ఫినిషర్. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే ధోని.. ఇన్నింగ్స్ చివర్లో వచ్చి దుమ్ము రేపుతాడు. అలా చివర్లో వచ్చి 20వ ఓవర్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ధోని. ఇప్పటి వరకు 20వ ఓవర్‌లో వచ్చి ధోని 564 పరుగులు చేశాడు. ఈ రికార్డును ఇప్పటి వరకు ఏ బ్యాటర్ కూడా చేయలేదు.కెప్టెన్‌గా వంద మ్యాచ్‌లను గెలిచిన సారథి మహేంద్ర సింగ్ ధోని మాత్రమే. ఐపీఎల్‌లో ధోని సారథిగా ఏకంగా 104 మ్యాచ్‌లు గెలిచాడు. ధోని మొత్తంగా ఐపీఎల్‌లో 234( ఇందులో సీఎస్కేకు 196) మ్యాచ్‌లు ఆడాడు. 206 ఇన్నింగ్స్ లలో 4,978 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో ధోనీ సగటు 39.20గా ఉండగా స్ట్రైక్ రేట్ 135.20గా ఉంది. ఐపీఎల్ లో ఎక్కువగా ఐదు లేదా ఆరు స్థానాల్లో బ్యాటింగ్ కు వచ్చిన ధోని.. తాను ఆడిన ప్రతీ పొజిషన్ లో హాఫ్ సెంచరీ సాధించాడు. ఇలా సాధించిన ఒకే ఒక్క ఆటగాడు ధోని మాత్రమే..ఐపీఎల్ ఫైనల్స్‌లో అత్యధిక సార్లు ఆడిన ఆటగాడు, కెప్టెన్ గా ధోని అరుదైన రికార్డును అందుకున్నాడు. ఇప్పటి వరకూ ధోనీ 10 ఫైనల్స్ ఆడాడు. ఇందులో నాలుగు సార్లు ట్రోఫీ కూడా గెలిచాడు. వికెట్ కీపర్ గా ధోని ఘనతలు అందుకోవడం రాబోయే తరాలకు కూడా సాధ్యం కాదు. ఐపీఎల్ లో ధోని.. 190 మ్యాచ్ లకు వికెట్ కీపర్ గా ఉండి 132 డిస్మిసల్స్ లో పాలు పంచుకున్నారు. 39 స్టపింగ్స్ కూడా చేశాడు. ఇది కూడా ఓ రికార్డే..

## అలా అయితే మేం ఇండియాకు రాం..

### ఐసీసీ మేనేజర్ ఆఫ్ క్రికెట్ వసీం ఖాన్



న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆసియా కప్ వివాదం కొద్దిరోజుల క్రితమే సద్దుమణిగిందని అనుకుంటున్న ప్రతీసారి ఇది రావణకాష్టంలా రగులుతూనే ఉంది. భద్రతా కారణాల నేపథ్యంలో తాము పాకిస్తాన్‌కు రాబోమని.. తటస్థ వేదికలపై అయితేనే ఆసియా కప్ ఆడతామని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) తేల్చి చెప్పింది. ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఏసీసీ) ఇరు వర్గాల మధ్య రాజీ కుదిర్చినా పాకిస్తాన్ క్రికెట్‌లో మాత్రం ఈ వివాదం కొనసాగుతునే ఉంది. తాజాగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)మాజీ సీఈవో, ప్రస్తుత అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) మేనేజర్ ఆఫ్ క్రికెట్ వసీం ఖాన్ సంచలన వ్యాఖ్యలతో మళ్లీ వివాదం చెలరేగుతుంది.ఆసియా కప్ నిర్వహణ వివాదం గురించి చర్చ జరుగుతున్న వేళ పాకిస్తాన్ లోని స్థానికంగా ఉన్న ఓ టీవీ ఛానెల్ తో వసీం ఖాన్ ఈ కామెంట్స్ చేశాడు. ఆసియా కప్ ఆడేందుకు భారత్ పాక్‌కు రాకుండా తటస్థ వేదికలపైనే ఆడతామని చెబుతుంటూ తాము మాత్రం వన్డే వరల్ కప్ కోసం ఇండియాకు వెళ్లేది లేదని, తాము ఆడే మ్యాచ్‌లకూ న్యూట్రల్ వేదికలు కావాలని డిమాండ్ చేశారు. వసీం ఖాన్ వ్యాఖ్యలకు తోడు ఆసియా కప్ నిర్వహణ వివాదంపై గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ ఆటగాళ్లు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఇండియన్ టీమ్ పాకిస్తాన్ కు వచ్చేందుకు వణుకు పుడుతుందని పాక్ మాజీ ఓపెనర్ ఇమ్రాన్ నజీర్ కామెంట్స్ చేశాడు.అసలు విషయం చెప్పకుండా భద్రత లోపం అంటూ కుంటి సాకులు చెబుతుందంటూ ఇమ్రాన్ నజీర్ విమర్శించాడు. ఇదిలా ఉండగా ఈ వివాదం మొదలైన కొత్తలో పీసీబీ కూడా ఆసియా కప్ ఆడేందుకు భారత్ పాక్ కు రాకుంటే మేం కూడా వన్డే వరల్ కప్ ఆడేందుకు ఇండియాకు రాబోము అంటూ హెచ్చరించింది. దీనిపై గతంలో కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. పాకిస్తాన్ రాకున్న వన్డే వరల్డ్ కప్‌కు ఏ లోటూ ఉండదని భారత్‌కు వచ్చిన దేశాలతోనే ఈ టోర్నీని ఘనంగా నిర్వహిస్తామని అనురాగ్ ఠాకూర్ అన్నారు.

## చరిత్ర సృష్టించిన లిటన్ దాస్.. ఫాస్టెస్ట్ ఫిఫ్టీ.. 16 ఏళ్ల రికార్డు బద్దలు



ఢాకా: బంగ్లాదేశ్ ఓపెనర్ లిటన్ దాస్ చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్ తరఫున టీ20 ఫార్మాట్‌లో అత్యంత వేగవంతంగా అర్ధ శతకం పూర్తి చేసుకున్న బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. ఐర్లాండ్‌తో బుధవారం నాటి మ్యాచ్లో ఈ ఫీట్ నమోదు చేశాడు.

**16 ఏళ్ల రికార్డు బద్దలు**

చట్టోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టీ20 సందర్భంగా 18 బంతుల్లో 50 పరుగులు మార్కును అందుకున్నాడు. తద్వారా మహ్మద్ అష్రాఫుల్ పేరిట ఉన్న రికార్డును లిటన్ దాస్ బద్దలు కొట్టాడు. కాగా 2007 టీ20 వరల్డ్ కప్ టోర్నీలో వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో ఆష్రాఫుల్ 20 బంతులో హాఫ్ సెంచరీ చేశాడు. జొహన్స్‌బర్గ్‌లోని వాండరర్స్ స్టేడియంలో ఈ ఘనత సాధించాడు

**41 బంతుల్లో**

ఈ క్రమంలో టీ20 ప్రపంచకప్–2022 ఈవెంట్లో టీమిండియాతో మ్యాచ్లో 21 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుని.. ఆష్రాఫుల్ తర్వాతి స్థానంలో నిలిచాడు లిటన్ దాస్. తాజా మ్యాచ్‌తో అతడిని అధిగమించాడీ వికెట్ కీపర్ బ్యాటర్. ఇక ఐర్లాండ్‌తో రెండో టీ20లో మొత్తంగా 41 బంతులు ఎదుర్కొన్న లిటన్ దాస్ 10 ఫోర్లు, 3 సిక్సుల సాయంతో 83 పరుగులు చేశాడు.లిటన్ దాస్‌కు తోడు మరో ఓపెనర్ రోనీ టాలూక్దర్ 44 పరుగులతో రాణించగా.. 202 పరుగుల భారీ స్కోరు చేసింది బంగ్లాదేశ్. వర్షం కారణంగా 17 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్లో 77 పరుగుల తేడాతో బంగ్లా గెలుపొందింది.

## ఐపీఎల్ ప్రారంభ వేడుకలకు టాలీవుడ్ హీరోయిన్స్



న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ప్రేక్షకాధరణ పొందిన టీ20 లీగ్ 16వ ఎడిషన్కు ఇంకా 2 రోజులే మిగిలి ఉండడంతో అభిమానుల్లో రోజురోజుకూ ఉత్కంఠ పెరుగుతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ యొక్క రాబోయే ఎడిషన్ మార్చి 31, 2023న ప్రారంభమవుతుంది. ఇందులో తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ మరియు నాలుగుసార్లు విజేత చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరుగుతుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది.అయితే ఐపీఎల్ 2023 ప్రారంభ మ్యాచ్‌కు ముందు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఒక్క లక్ష 25 వేల మంది కూర్చునే ప్రేక్షకుల సామర్థ్యంతో ప్రపంచంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా ప్రసిద్ధి చెంది స్టేడియంలో తొలి మ్యాచ్ జరగనుంది. ప్రారంభ వేడుకలో నటి తమన్నా భాటియా అభిమానుల ముందు డ్యాన్స్ ప్రదర్శన చేయనుంది. ఈ విషయాన్ని ఇండియన్ ప్రీమియర్ లీగ్ తమ ట్విట్టర్ హ్యాండిల్లో పోస్ట్ చేసింది. ప్రపంచంలోని అతిపెద్ద క్రికెట్ స్టేడియం – నరేంద్ర మోడీ స్టేడియంలో మేము అతిపెద్ద క్రికెట్ పండుగను జరుపుకుంటున్నందున, అద్భుతమైన ప్రారంభ వేడుకలో తమన్నా భాటియాతో కలిసి పాల్గొనండి! 31 మార్చి 2023 – స్టార్ స్పోర్ట్స్ మరియు జియో సినిమాలో, ఇండియన్ ప్రీమియర్ లీగ్ అని ట్వీట్ చేసింది.ఈ ప్రారంభ వేడుకల్లో కత్రినా కైఫ్, టైగర్ ష్రాఫ్, అరిజిత్ సింగ్ మరియు రష్మిక మందన్న వంటి ప్రముఖులు కూడా పాల్గొనున్నట్లు తెలుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2023 కూడా చాలా ప్రత్యేకమైనది, ఎందుకంటే మూడు సీజన్ల తర్వాత అన్ని జట్లు తమ సొంత ప్రేక్షకులు, సొంత స్టేడియంలో మ్యాచ్ లను ఆడనున్నాయి. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లు కరోనా మహమ్మారి కారణంగా యొక్క చివరి మూడు ఎడిషన్లు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో జరిగాయి. టోర్నమెంట్ చరిత్రలో మొదటిసారిగా అభిమానులు కొత్త నిబంధనలను చూసే అవకాశం ఉంది.

## అందుకే అల్లు అర్జున్ను ఐకాన్ స్టార్ అనేది..

### బన్నీపై ప్రశంసలు కురిపించిన టాప్ డైరెక్టర్



హైదరాబాద్: 'రుద్రమదేవి' సినిమాతో హిట్ అందుకొని ఇప్పుడు 'శాకుంతలం' తో పలకరించనున్నాడు టాలెంటెడ్ డైరెక్టర్ గుణశేఖర్ .ఏప్రిల్ 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. సమంత (ఖ్చిఝ్ట్చజ్చి) ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా త్రీడీ ట్రైలర్ను తాజాగా విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణశేఖర్ మీడియాతో మాట్లాడారు. అల్లు అర్హ (అజూజూం అటజ్చి)పై ప్రశంసలు కురిపించిన ఆయన బన్నీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అల్లు అర్జున్కు మాతృభాషపై మమకారం ఎక్కువన్నారు.''శాకుంతలం' సినిమాలో భరతుడి పాత్ర చాలా కీలకమైనది. ఆ రోల్కు ఎవరైనా స్టార్ కిడ్ అయితే బాగుంటుందనుకున్నాం. ఇన్స్టాలో అర్హ ఫొటోలు చూడగానే తనైతే సరిపోతుందనిపించింది. అప్పుడు బన్నీని అడిగాం. ఆయన వెంటనే అంగీకరించారు. అర్హ తెలుగు చాలా స్పష్టంగా మాట్లాడుతుంది. తన పాత్ర క్లైమాక్స్కు ముందు వస్తుంది. లాస్ట్ 15 నిమిషాలు అల్లు అర్జున్ను దింపేసేలా నటించింది'' అంటూ అర్హపై గుణశేఖర్ పొగడ్తల వర్షం కురిపించారు.ఇక బన్నీ గురించి ఆయన మాట్లాడుతూ.. ''అల్లు అర్జున్ (అజూజూం అట్జ౧) 'రుద్రమదేవి' సినిమాలో ఓ పాత్ర చేసి సపోర్ట్ చేశాడు. ఇప్పుడు 'శాకుంతలం' సినిమా కోసం అర్హను అడిగిన వెంటనే అంగీకరించాడు. కొవిడ్ సమయంలో వాళ్ల అమ్మాయిని పంపాడు. ఐకాన్ స్టార్కు అల్లు అర్జున్ కరెక్టా సరిపోతాడు. నటనపరంగానే కాదు.. తన ఆలోచనలు కూడా చాలా ఉన్నతంగా ఉంటాయి'' అని చెప్పారు.

## చేయని నేరానికి నేనెందుకు ఇంట్లో కూర్చోవాలి..

### విడాకులపై సమంత ఆసక్తికర వ్యాఖ్యలు



అగ్ర కథానాయిక సమంత తన విడాకులపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైవాహిక బంధంలో తాను పూర్తి నిజాయతీగా ఉన్నానని, కాకపోతే అది వర్కౌట్ కాలేదని అన్నారు. ఈ మేరకు 'శాకుంతలం' ప్రమోషన్స్‌లో భాగంగా వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న ఆమె.. తన వ్యక్తిగత జీవితంపై ఎన్నో విషయాలను బయటపెట్టారు. ఇందులో భాగంగా 'పుష్ప'లో ఐటెమ్ సాంగ్ చేయడంపైనా స్పందించారు.

**ఐటెమ్ సాంగ్ చేయొద్దన్నారు..!**

''వైవాహిక బంధానికి స్వస్తి పలికిన కొంతకాలానికే నాకు 'పుష్ప'లో 'ఊ అంటావా' ఆఫర్ వచ్చింది. నేనే తప్పు చేయనప్పుడు బాధపడుతూ ఇంట్లోనే ఎందుకు కూర్చోవాలనిపించింది. వెంటనే దాన్ని ఓకే చేసేశాను. ఆ పాటను అనౌన్స్ చేసినప్పుడు కుటుంబసభ్యులు, తెలిసినవాళ్లు ఫోన్లు చేసి..''ఇంట్లో కూర్చో చాలు. విడిపోయిన వెంటనే నువ్వు ఐటెమ్ సాంగ్స్ చేయడం బాగోదు'' అని సలహాలు ఇచ్చారు. నన్ను ఎప్పుడూ ప్రోత్సహించే స్నేహితులు కూడా ఆ పాటను చేయొద్దనే అన్నారు. కానీ నేను దాన్ని అంగీకరించలేదు. ఎందుకంటే.. వైవాహిక బంధంలోనేను100 శాతం నిజాయతీగా ఉన్నా ను. కాకపోతే అది వర్కౌట్ కాలేదు. అలాంట ప్పుడు నేనేదో నేరం చేసిన దానిలాగా ఎందుకు దాక్కోవాలి? నేను చేయని నేరానికి నన్నునేను హింసించుకుని, ఎందుకు బాధపడాలి?''

**ఏ నటికి రాకూడని పరిస్థితి..!**

''నేను ఇప్పటికే ఎన్నో బాధలుపడ్డాను. నటిగా ప్రతి విషయంలో పర్‌ఫెక్ట్‌గా ఉండాలని, మరింత అందంగా కనిపించాలని కష్టపడుతూనే ఉన్నాను. మయోసైటిస్, మెడికేషన్ కారణంగా నాపై నాకే కంట్రోల్ లేకుండా పోయింది. దాని వల్ల ఒక్కోసారి నేను నీరసంగా కనిపించవచ్చు, ఒక్కోసారి బొద్దుగా కనిపించవచ్చు. నేను స్టైల్ కోసం కళ్లద్దాలు పెట్టుకుంటున్నానని కొంత మంది అనుకోవచ్చు. కాకపోతే అది నిజం కాదు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెలుతురిని నా కళ్లు తట్టుకోలేవు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి ఏ నటికి రాకూడదు. ఎందుకంటే కళ్లతోనే నటీమ ణులు పలు భావాలు పలికిoచాలి. గడిచిన ఎనిమిది నెలలుగా ప్రతి రోజూ నేను పోరాటం చేస్తూనే ఉన్నాను. బాధను అనుభవిస్తూనే ఉన్నాను. అన్నింటినీ దాటుకుని ఈ స్థాయికి వచ్చాను. కాబట్టి, ఇప్పుడు ఎవరైనా సరే నా లుక్స్ గురించి కామెంట్స్ చేసినా నేను పెద్దగా పట్టించుకోను'' అని సమంత వివరించారు.

**మనం సినిమా**

## అంచనాలు పెంచేసిన 'సైంధవ్' పోస్టర్..



విక్టరీ వెంకటేష్‌కు తెలుగు ప్రేక్షకుల ఉండే ఫాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ వెంకీ అంటే అభిమానం ఎక్కువ. గతేడాది ఎఫ్ 3 తో కడుపుబ్బా నవ్వించిన వెంకీ.. ఇటీవల మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన ఓరి దేవుడాలో ఓ ప్రత్యేకమైన పాత్రను పోషించారు. ఇక ఇటీవల రానాతో కలిసి రానా నాయుడు వెబ్ సిరీస్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ ఏడాది డైరెక్టర్ శైలేశ్ దర్శకత్వంలో ఓ యాక్షన్ మూవీ చేస్తున్నారు. కెరియర్ పరంగా వెంకీకి ఇది 75వ సినిమా. వెంకట్ బోయనపల్లి నిర్మిస్తోన్న ఈ కు సంతోష్ నారాయణ్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ నుంచి విడుదలైన వీడియో.. యాక్షన్ ఓ రేంజ్‌లోనే ఉంటుందనేది అర్థమయ్యింది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అప్డేట్ రాలేదు.తాజాగా సినిమా రిలీజ్ డేట్ ప్రకటించింది చిత్రయూనిట్. ఈ ఏడాది డిసెంబర్ 22న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చెబుతూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. భారీ పేలుడు పదార్థాలకు సంబంధించిన కంటైనర్‌పై.. తుపాకీ పట్టుకుని కూర్చున్న వెంకీ పోస్టర్ ఆకట్టుకుంటోంది. అప్పటికే ఆయన గాయపడి ఉండడం చూస్తుంటే.. ఇంకా ఎవరైనా వస్తే రానీ చూసుకుందాం అన్నట్లుగా ఆయన అక్కడ కూర్చుని వెయిట్ చేస్తున్నాడనే విషయం తెలిసిపోతుంది. ఈ సినిమాలో నవాజుద్దీన్ సిద్దికీ ఒక కీలకమైన పాత్రలో కనిపించనున్నాడు.

## యూట్యూబ్‌ను షేక్ చేస్తోన్న 'చమ్కీల అంగిలేసి'..



నాని – కీర్తిసురేశ్ జంటగా నటించిన యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్ 'దసరా'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. మార్చి 30న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా నుంచి విడుదలైన 'చమ్కీల అంగిలేసి' పాట ప్రస్తుతం యూట్యూబ్ను షేక్ చేస్తోంది. విడుదలైన మూడు వారాల్లోనే 30 మిలియన్లకు పైగా వ్యూస్తో యూట్యూబ్ ట్రెండింగ్‌లో దూసుకెళ్తోంది. తెలంగాణ యాసలో సాగే ఈ పాట కేవలం తెలుగులోనే కాకుండా మిగిలిన భాషల్లోనూ సూపర్ హిట్ అందుకుంది. దీంతో యువత ఈ పాటకు కవర్ సాంగ్స్ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. అలా, ఇప్పటికీ వరకూ విడుదలైన కవర్ సాంగ్స్, యూట్యూబ్ షాట్స్‌పై ఓ లుక్కేయండి..!

## సోషల్ మీడియాలో మహేశ్ రికార్డు..



టాలీవుడ్‌లో సూపర్ స్టార్ మహేశ్ బాబుకు ఉన్న క్రేజ్ గురించి అందరికీ తెలిసిందే. ఈ టాప్ హీరోకు సోషల్మీడియాలోనూ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ఇప్పుడు అదే ఫాలోయింగ్‌తో నయా రికార్డు సృష్టించాడు. అత్యధిక మంది ఫాలోవర్స్‌ను కలిగిన ఏకైక సౌత్ ఇండియన్ హీరోగా మహేశ్ నిలిచాడు. ప్రతి సోషల్మీడియా ప్లాట్‌ఫామ్ ఫాలోవర్స్‌లోనూ కోటిని క్రాస్ చేసి తనకున్న క్రేజ్‌ను చూపాడు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్లైన ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాల్లో మహేశ్ ఏకంగా 10 మిలియన్లకు పైగా ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మూడు ప్లాట్‌ఫామ్‌లలో కోటిని క్రాస్ చేసిన ఏకైక సౌత్ ఇండియన్ హీరోగా సరికొత్త రికార్డు సృష్టించాడు. ఫాలోవర్స్ విషయంలో ఫేస్‌బుక్, ట్విటర్లలో 10 మిలియన్లను ఎప్పుడో దాటేసిన మహేశ్ తాజాగా ఇన్‌స్టాలోనూ కోటికి చేరుకున్నాడు. దీంతో ఈ మూడింటిలో ఎక్కువమంది ఫాలోవర్స్ ఉన్న ఏకైక సౌత్ ఇండియన్ స్టార్‌గా మహేశ్ నిలిచాడు. ఎప్పుడూ సోషల్మీడియాలో యాక్టివ్‌గా ఉండే అభిమాన హీరో ఇలా రికార్డు క్రియేట్ చెయ్యడంతో ఆయన ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే మహేశ్ ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిసున్నాడు. వీళ్లిద్దరి కాంబినేషన్‌లో వస్తోన్న మూడో సినిమా ఇది.ఇందులో మహేశ్ సరసన పూజా హెగ్డే, శ్రీలీ ల నటిస్తున్నారు. ఈ సినిమా (ఎస్ఎస్ఎంబీ28) వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రేక్షకుల ముం దుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్టుక్లో మహేశ్ మాస్ అవతారంలో కనిపించి అలరించాడు.

## ఆసుపత్రిలో చేరిన సీనియర్ నటుడు శరత్ బాబు



సీనియర్ నటుడు శరత్ బాబు గురించి పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోగా, సెకండ్ హీరోగా, సపోర్టివ్ క్యారెక్టర్స్‌లో ఆయన నటించి మెప్పించాడు. ప్రస్తుతం స్టార్ హీరోలకు తండ్రిగా, గురువుగా మెప్పిస్తున్నారు. ఇక శరత్ బాబు.. అలనాటి లేడీ కమెడియన్ రమాప్రభ భర్త. వీరిద్దరూ ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ తరువాత కొన్నేళ్లకే విబేధాల వలన విడిపోయారు. ఇకపోత శరత్ బాబు అస్వస్థతకు గురైనట్లు సమాచారం అందుతుంది. ఆయన చెన్నైలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారట. ఇక ఈ విషయాన్నీ హీరోయిన్ కళ్యాణి తన ఫేస్ బుక్ ద్వారా అభిమానులకు తెలిపింది. నాకు ఇష్టమైన హీరో.. అప్పట్లో అమ్మాయిల కలల రాకుమారుడు శరత్ బాబు గారు త్వరగా కోలుకోవాలని మనం స్వామిని వేడుకుందాం.. శ్రీరామ రక్ష అని చెప్పుకొచ్చింది. దీంతో ఆయనకు ఏమైందో అని అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఆయన ఆరోగ్యానికి ఏం జరిగింది అనేది తెలియాల్సి ఉంది. అయినా అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు.

## 'మధురం' పోస్టర్ ప్రామిసింగ్‌గా ఉంది విశ్వక్ సేన్



ఉదయ్, వైష్ణవి హీరోహీరోయిన్లుగా నటించిన తాజా చిత్రం 'మధురం'. శ్రీ వెంకటేశ్వర ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై బంగార్రాజు ఎం నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాజేష్ చికిలే దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్టుక్ పోస్టర్ని మాస్ కా దాస్ విశ్వక్ సేన్ విడుదల చేసి టీమ్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు.'పోస్టర్ చూడటానికి చాలా ప్రామిసింగ్ గా ఉంది. నాకు కూడా ఈ మూవీ చూడాలని చాలా క్యూరియాసిటీగా ఉంది' అని విశ్వక్ అన్నారు. అడగగానే పెద్దమనసుతో ఒప్పుకొని ఫస్ట్ లుక్ పోస్టర్‌ని విడుదల చేసిన విశ్వక్‌సేన్‌కు ఎప్పుడు రుణపడి ఉంటామని చిత్రబృందం పేర్కొంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.